DATE: 24-02-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

# ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 241

పేజీలు - 10
వెల: రూ 5/-

prajamantalu.com

గురువారం 24 ఫిబ్రవరి, 2022



వైఎస్సార్ తెలంగాణ పార్టీకి ఈసీ గుర్తింపు మార్చిలో ప్రజాప్రస్థానం కోసం షర్మిల ఆలోచన 2లో



టూరిజం కోసం లక్షకోట్లు తగలేశారు మల్లన్నసాగర్ పేరుతో డబ్బులు వృథా 2లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

### రెండు దేశాల మధ్య

# ఉద్రిక్తత

## రష్యాపై ప్రపంచ దేశాల ఆంక్షలు

- అయినా ఉక్రెయిన్ విషయంలో వెనక్కి తగ్గని రష్యా
- అమెరికా మద్దతు ఉన్నా నమ్మలేకపోతున్న ఉక్రెయిన్
- ఉక్రెయిన్‌లో అత్యవసర పరిస్థితి
- 30 రోజుల పాటు ఉంటుందని ప్రకటన



న్యూఢిల్లీ,ఫిబ్రవరి23:
ఉక్రెయిన్ పై రష్యా దాడి అనివార్యమా అన్న చర్చ ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా జరుగుతోంది. అదే జరిగితే అమెరికా, బ్రిటన్, జర్మనీ వంటి దేశాలు ఊరుకుంటాయా. లేక ఉక్రెయిన్ కు సాయం చేస్తాయా అన్న చర్చ కూడా సాగుతోంది. ఒకవేళ యుద్ధం వస్తే మనదేశం ఏం చేస్తుంది? భారత్‌లో పెట్రోల్, వంట నూనెల ధరలు పెరుగుతాయని అంటున్నారు. కొవిడ్ ప్రభావం తగ్గడంతో ఇప్పుడిప్పుడే సాధారణ పరిస్థితులు నెలకొంటున్నాయి. ప్రపంచంలో అమెరికాకు ధీటుగా నిలిచే దేశంగా గుర్తింపు ఉన్న రష్యాకు చెక్ పెట్టాలంటే ఆ ప్రాంతంలో పాగా వేయాలనేది అమెరికా ఆలోచన. అందుకే నాటో కూటమిలో చేరాలని ఉక్రెయిన్ ను ఒత్తిడి తెస్తోంది. ఆ

- మిగతా 2లో

## ప్రత్యక్ష పరీక్షల రద్దు పిటిషన్ కొట్టివేత

### రద్దు చేయాలన్న అభ్యర్థనను తోసిపుచ్చిన సుప్రీం

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23: ఆఫ్‌లైన్ పరీక్షలు రద్దుచేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. సీబీఎస్‌ఈ, ఐఎఎస్‌ఈతో పాటు ఇతర బోర్డ్ ఎగ్జామ్స్ అన్ని క్యాన్సిల్ చేయాలన్న అభ్యర్థనను తోసిపుచ్చింది. ఈ పిటిషన్లు విద్యార్థుల్లో గందరగోళం సృష్టించడంతో పాటు వారిలో తప్పుడు ఆశలు కల్పిస్తాయని జస్టిస్ ఏఎం ఖన్విల్కర్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం

- మిగతా 2లో



# వేల కోట్లు కట్టించాం

### మాల్యా, నీరవ్ మోదీ వంటి వారిపై ప్రతి పైసా రికవరీ చేస్తాం

### సుప్రీం కోర్టుకు కేంద్రం వివరణ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి23: బ్యాంకులను మోసం చేసి పరారీలో ఉన్న మోసగాళ్ల నుంచి ప్రతి పైసా రికవరీ చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. బ్యాంకులను మోసం చేసి పరారీలో ఉన్న విజయ్ మాల్యా , నీరవ్ మోడీ, మెహుల్ చోక్సీ నుంచి ఇప్పటివరకు రూ.18,000 కోట్లను రికవరీ చేసినట్లుగా వెల్లండించారు. ఈ మేరకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఇవాళ సుప్రీంకోర్టుకు వెల్లడించారు. మెహతా మాట్లాడుతూ పిఎంఎల్‌ఏ

- మిగతా 2లో



### అందుకే జాతీయ రాజకీయలపై

# దృష్టి పెట్టా

- దేశం దారితప్పుతోంది...చక్క దిద్దుకోవాలి
- మల్లన్నసాగర్ సభలో స్పష్టం చేసిన సీఎం కేసీఆర్
- ఎక్కడ కరువున్నా.. తెలంగాణలో ఉండదు
- కాళేశ్వరం ఎత్తిపోతలతో మారిన ముఖచిత్రం
- మల్లన్న సాగర్ అతిపెద్ద జలాశయంగా నిర్మాణం
- మల్లన్నసాగర్‌లో హరీష్‌రావు కీలక భూమిక
- వేదిక మీది నుంచి ప్రశంసలు కురిపించిన కేసీఆర్
- రాష్ట్ర ప్రజలకు మల్లన్న సాగర్ అంకితం చేసిన సీఎం కేసీఆర్
- తొలుత కొమురవెల్లి మల్లన్నకు పూజలు
- కొమురవెల్లి మల్లన్నకు గోదారిజలాభిషేకం



సిద్దిపేట,ఫిబ్రవరి23:
సిద్దిపేట జిల్లాలో నిర్మించిన మల్లన్నసాగర్ రిజర్వాయర్‌ను సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజలకు అంకితం చేసారు. తొలుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ కొమురవెల్లి మల్లన్నకు పూజలు చేశారు.. మల్లన్నసాగర్ గోదావరి జలాలతో మల్లన్నకు జలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. సీఎం వెంట మంత్రి హరీష్‌రావు, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, తదితరులు

- మిగతా 5లో

## తెలంగాణలో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు

### మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

నిజామాబాద్,ఫిబ్రవరి23: సీఎం కేసీఆర్ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా 2లో

### అల్లం పద్మ మృతి పట్ల

## మంత్రి కొప్పుల సంతాపం



హైదారాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజా మంటలు) :
మీడియా అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ సతీమణి పద్మ మృతి పట్ల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆమె చురుకైన పాత్ర పోషించారని, పద్మ అకాల మరణం తీవ్ర బాధాకమని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాల్సిందిగా భగవంతున్ని ప్రార్థిస్తున్నానని మంత్రి కొప్పుల ఈశ్వర్. ఒక ప్రకటనలో తెలిపారు.

**"ప్రజా మంటలు" బృందం సంతాపం**


గత నాలుగు దశాబ్దాలపాటు అల్లం నారాయణ కుటుంబంతో పరిచయం ఉన్న మాకు అల్లం పద్మ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆమె ఆస్పత్రిలో ఉన్నా, త్వరలోనే కోలుకొని ఇంటికి తిరిగి వస్తారని ఆశించినా, ఈ రోజు అకస్మాత్తుగా మరణ వార్త ఆవినడం ఊహించలేకపోయామని, వారి కుటుంబానికి, ప్రజామంటలు సంపాదకులు, సిహెచ్ వి ప్రభాకర్ రావు, పత్రిక సిబ్బంది తమా సంతాపం తెలిపారు.

**మాజీ మంత్రి రాజేశం గౌడ్ సంతాపం**

తెలంగాణ ఉద్యమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న అల్లం పద్మ ఎందరికో స్ఫూర్తిదాయకంగా ఉన్నారని, ఆమె అకాల మరణం మనస్తాపం కలిగించిందని, అల్లంనారాయణకు, యితర కుటుంభ సభ్యులకు

- మిగతా 2లో

## ప్రజానాడి




# దావూద్ ఇబ్రహీంతో లింకులు

## మహామంత్రి నవాబ్ మాలిక్ అరెస్ట్

ముంబై,ఫిబ్రవరి23:మహారాష్ట్ర మంత్రి, ఎన్సీపీ నేత నవాబ్ మాలిక్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. అండర్ వరల్డ్ డాన్ దావూద్ ఇబ్రహీం మనీలాండరింగ్ వ్యవహారాలకు సంబంధించిన కేసులో నవాబ్ మాలిక్‌ను ఈడీ ఉదయం నుంచి ప్రశ్నిస్తోంది. అక్రమ నగదు లావాదేవీల నిరోధక చట్టం కింద నవాబ్ మాలిక్ మరణ వాంగ్మూలాన్ని కూడా ఈడీ నమోదు చేసింది. విచారణ నిమిత్తమై ఈడీ అధికారులు ఈ రోజు ఉదయం 7 గంటలకే నవాబ్ మాలిక్ నివాసానికి చేరుకున్నారు. దీంతో ఉదయం నుంచే మహారాష్ట్ర రాజకీయాలు వేడెక్కాయి. ఈడీ అరెస్ట్‌పై మంత్రి నవాబ్ మాలిక్ స్పందించారు. తానేమీ భయపడనని స్పష్టం చేశారు. పోరాడుతూనే వుంటానని, గెలుపు తథ్యమని నవాబ్ మాలిక్ ధీమా వ్యక్తం చేశారు.మంత్రి నవాబ్ మాలిక్‌ను ఈడీ ప్రశ్నించడంపై మహారాష్ట్ర నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శివసేన ఎంపీ సంజయ్ రౌత్ మాట్లాడుతూ? నవాబ్ మాలిక్ కేబినెట్ మంత్రి అని, ఓ సీనియర్ నేత అని, కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా ఈడీ ప్రశ్నించడం ఏంటని విరుచుకుపడ్డారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని, 2024 తర్వాత బీజేపీ నేతలకూ ఇదే గతి పడుతుందని రౌత్ హెచ్చరించారు. ఇక ఎన్సీపీ నేత సుప్రియా సూలే కూడా స్పందించారు. ఎలాంటి నోటీసులు జారీ చేయకుండానే ఈడీ ప్రశ్నించడం తప్పని ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. నవాబ్ మాలిక్‌కు ఈడీ నోటీసులు వస్తాయని బీజేపీ కొన్ని రోజుల నుంచే ట్వీట్లు చేస్తోందని, ఇది మహారాష్ట్రకే అవమానమని సుప్రియా సూలే అన్నారు.



# రెండు దేశాల మధ్య ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

కూటమిలో చేరితే ఊరుకునేది లేదని రష్యా బలంగా హెచ్చరించింది. ఫలితంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఏ క్షణమైనా ఉక్రెయిన్ పై రష్యా బలగాలు దాడులు చేసే అవకాశముంది. ఆఫ్ఘనిస్తాన్ లో 20 ఏళ్ల పాటు తమ సైనికులను ఉంచిన అమెరికా హఠాత్తుగా అక్కడ నుంచి వెళ్లిపోయింది. ఫలితంగా తిరిగి ఉగ్రవాదుల చేతుల్లోకి ఆ దేశం వెళ్లిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఉక్రెయిన్ కు కూడా మేము ఉన్నాం. మీకెందుకు అని భరోసా ఇస్తున్నా,నమ్మే పరిస్థితుల్లో ఆదేశం లేదు. ఫలితంగా రష్యాకు లొంగాల్సిన పరిస్థితి ఏర్పడింది. రష్యాతో పోల్చుకుంటే ఉక్రెయిన్ సైనిక బలం, ఆయుధ సంపత్తి చాలా తక్కువ.

రష్యా, ఉక్రెయిన్, ఫ్రాన్స్, జర్మనీ మధ్య మిన్స్క్ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంలో ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోకూడదని, రష్యా అనుకూల వేర్పాటువాద ప్రాంతం డాన్‌బాస్ నుంచి రష్యన్ దళాల ఉపసంహరించుకోవాలని ఉంది. అమెరికా కూడా ఈ కూటమిలో భాగమే. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఏకగ్రీవంగా ఈ ఒప్పందాన్ని ఆమోదించింది. ఉక్రెయిన్ సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించాలి. సైనిక జోక్యం వద్దు. డాన్‌బాస్‌కు పూర్తి స్వయంప్రతిపత్తి కల్పించాలి. రష్యాతో సరిహద్దు ఆనుకుని ఉన్న ప్రాంతంతో సహా ఉక్రెయిన్ అంతటా అధికార వికేంద్రీకరణ జరపాలనేది ఒప్పంద సారాంశం. ఈ ఒప్పందాన్ని అమలు చేయాలని రష్యా కోరుతోంది. ఉక్రెయిన్ కాదంటోంది. ఇందుకు అమెరికా మద్దతు పలుకుతోంది. అదే అసలు సంక్షోభానికి కారణం. శాంతియుత వాతావరణం కోసం ప్రయత్నిస్తున్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ పైకి ప్రకటిస్తున్నాడు. కానీ 24 గంటలు గడవకముందే లుహాన్స్, డోనెస్క్ లు ప్రత్యేక దేశాలుగా గుర్తిస్తూ సంతకాలు చేయడంతో బిత్తరపోవడం ఉక్రెయిన్ తో పాటు..నాటో దేశాల వంతైంది. ఈ క్రమంలో రష్యాపై అమెరికా అర్థిక ఆంక్షలు విధించింది. రష్యా అతిపెద్ద ఆర్థిక సంస్థలు వెబ్, సైనిక బ్యాంకుపై ఆంక్షలు విధించామన్నారు అధ్యక్షుడు జో బైడెన్. రష్యాపై ఇప్పటికే జర్మనీ, బ్రిటన్ ఆర్థికపరమైన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. రష్యా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తుందంటున్నారు అమెరికా అధ్యక్షుడు జో బెడెన్. ఉక్రెయిన్ భూభాగాన్ని ఆక్రమించాలని పుతిన్ చూస్తున్నాడు. వెస్ట్ దేశాలతో రష్యాకు ఉన్న వ్యాపార, వాణిజ్య సంబంధాలను నిలిపివేశామని చెప్పారాయన. రష్యాలోని ప్రముఖులపై కూడా ఆంక్షలు విధింపు అమలవుతోంది. ఉక్రెయిన్‌కు అన్నివిధాలా సహాయం అందిస్తామన్నారు. ఉక్రెయిన్‌పై దండయాత్రకు దిగిన రష్యాతో స్నేహ సంబంధాలకు జర్మనీ కటీఫ్ చెప్పింది. రష్యా నుంచి తమ దేశానికి గ్యాస్ సరఫరాకు చేపట్టిన నార్డ్ స్ట్రీమ్-2 గ్యాస్ పైప్‌లైన్ సర్టిఫికేషన్ ప్రాసెస్ నిలిపేస్తామని జర్మనీ చాన్స్‌లర్ ఒలాఫ్ స్కూల్జ్ చెప్పారు. రష్యా అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తే ఆంక్షలు తప్పవంటోంది జర్మనీ. రష్యాకు చెందిన ఐదు బ్యాంకులపై ఆంక్షలు పెట్టామన్నారు బ్రిటన్ ప్రధాని బోరిక్ జాన్సన్. రోషియా బ్యాంక్, ఐఎస్ బ్యాంక్, జనరల్ బ్యాంక్, ప్రామ్స్‌వ్యాజ్ బ్యాంక్, బ్లాక్ సీ బ్యాంకులతోపాటు రష్యాకు చెందిన ముగ్గురు అత్యంత ధనవంతులపై కూడా ఆంక్షలు కొనసాగుతున్నాయి. ఉక్రెయిన్-రష్యా సరిహద్దుల్లో నెలకొన్న తీవ్రమైన ఉద్రిక్తతల నేపథ్యంలో.. ఉక్రెయిన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఉక్రెయిన్‌లో 30 రోజుల పాటు అత్యవసర పరిస్థితి కొనసాగుతుందని ప్రకటించింది. అప్పటి వరకు ఉక్రెయిన్, రష్యా దేశాల మధ్య ఉద్రిక్తతలు తగ్గకపోతే అత్యవసర పరిస్థితిని మరికొన్ని రోజులు పొడిగించవచ్చని తెలిపింది. వేర్పాటువాద ప్రాంతాలైన డొనెట్స్క్, లుహాన్స్క్‌లో తప్ప.. దేశంలోని మిగతా అన్ని ప్రాంతాల్లో అత్యవసర పరి?స్థితి 30రోజుల పాటు కొనసాగుతుందని ఉక్రెయిన్ ఉన్నత భద్రతాధికారి వెల్లడించారు. ఉక్రెయిన్‌లోని డొనెట్స్క్, లుహాన్స్క్ వేర్పాటువాద ప్రాంతాలను.. రష్యా నేరుగా తన అధీనంలోకి తీసుకున్న విషయం తెలిసిందే. రష్యా అనుకూల రెబెల్స్ అధీనంలో ఉన్న ఆ ప్రాంతాలకు 'స్వతంత్ర హోదా' ఇస్తున్నట్టు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం అర్ధరాత్రి ప్రకటించారు.

ఉక్రెయిన్ నుంచి భారత్‌కు చేరుకున్న ప్రవాసులు

ఏ క్షణమైనా ఉక్రెయిన్‌పై రష్యా సైన్యం దాడి చేసేందుకు అవకాశం ఉందనే వార్తలొస్తున్నాయి. ఈ క్రమంలో సుమారు 250 మంది భారతీయులు స్వదేశానికి తిరిగొచ్చారు. భారతీయ నిపుణులు, విద్యార్థులతో బయల్దేరిన ఎయిర్ ఇండియా విమానం ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో మంగళవారం రాత్రి చేరుకుంది. ఈ విషయాన్ని కేంద్ర విదేశాంగశాఖ సహాయ మంత్రి మురళీధరన్ సోషల్ మీడియా ద్వారా స్పష్టం చేశారు. అంతేకాకుండా ఉక్రెయిన్‌లో ఉన్న భారతీయులను ఇండియాకు తరలించేందుకు మరిన్ని విమానాలను నడపనున్నట్టు పేర్కొన్నారు. ఉద్రిక్తతల నేపథ్యంలో తాత్కాలికంగా ఉక్రెయిన్‌ను వీడాలని భారతీయులకు ఇప్పటికే సూచించిన ఇండియన్ ఎంబసీ మంగళవారం కూడా ఇదే విషయాన్ని పునరుద్ఘాటించింది. కాగా.. ఉక్రెయిన్‌లో సుమారు 20వేల మంది వరకు భారతీయ విద్యార్థులు, నిపుణులు ఉన్నట్టు సమాచాం. అయితే ప్రధాన పట్టణాల్లో ఎలాంటి ఉద్రిక్తతలు కానరావడం లేదని భారత్ చేరుకున్న విద్యార్థులు అన్నారు.

## తెలంగాణలో నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులు

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణలో మరో 4 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తున్నామని ఆయన వెల్లడించారు. విద్యారంగంలోనూ తెలంగాణను నంబర్ వన్ స్థానంలో ఉంచాలనే లక్ష్యంతో మన ఊరు- మన బడి కార్యక్రమం చేపట్టామని ఆయన తెలిపారు. రాజకీయాలకు అతీతంగా స్కూల్స్ ఎంపిక చేస్తూ.. ప్రైవేటు స్కూల్స్ దోపిడీ ని అరికట్టేందుకు ముందుకు సాగుతున్నామని ఆయన అన్నారు.

పూర్వ విద్యార్థులు, దాతలు ముందుకు రావాలని, కోటి రూపాయలు విరాళం ఇస్తే ఆ స్కూలు కు వారి పేరు పెడతామని ఆయన పేర్కొన్నారు. మొదటి విడతలోనే 65 శాతం విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించామని, 12 రకాల అంశాల్లో పాఠశాలల అభివృద్ధి చేస్తున్నామన్నారు. తాగు నీరు, విద్యుత్, ఫర్నీచర్, శానిటేషన్, కిచెన్ షెడ్, ప్రహరీ గోడల నిర్మాణం చేపడుతున్నామని ఆయన వెల్లడిమచారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే హెడ్ మాస్టర్ ల పై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అల్లం పద్మ మృతి పట్ల మంత్రి కొప్పుల సంతాపం

మొదటిపేజీ తరువాయి..

మాజీ మనత్రి, ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్ జి రాజేశాం గౌడ్, ప్రగాడ సంతాపాన్ని తెలిపారు.

వినోద్ కుమార్ సంతాపం

తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ గారి సతీమణి అల్లం పద్మ గారు మృతి చెందడం పట్ల రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో అల్లం పద్మ గారు చురుకైన పాత్ర పోషించారని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు వినోద్ కుమార్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

మంత్రి గంగుల సంతాపం

తెలంగాణ మీడియా అకాడెమీ చైర్మన్ అల్లం నారాయణ సతీమణి అల్లం పద్మ మరణం పట్ల రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు

## వైఎస్సార్ తెలంగాణ పార్టీకి ఈసి గుర్తింపు

### మార్చిలో ప్రజాప్రస్థనం కోసం షర్మిల ఆలోచన
### రైతులకు వయోపరిమితిపై మండిపడ్డ షర్మిల

హైదరాబాద్,ఫిబ్రవరి23: వైసిపి తెలంగాణ పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు ఇచ్చింది. ఈ మేరకు ఇసి నుంచి సమాచారం వచ్చినట్లు తెలుస్తోంది. దదీంతో వైఎస్ షర్మిల మార్చిలో ప్రజాప్రస్థానం పాదయాత్రను కొనసాగించాలని నిర్ణయించారు. ఇదిలావుంటే సీఎం కేసీఆర్ పై వైఎస్సార్ టీపీ చీఫ్ షర్మిల




మరోమారు విమర్శలకు దిగారు. 59 ఏండ్లు దాటినోళ్లు రైతులు కాదా అని ఆమె ప్రశ్నించారు. వాళ్లకు రైతుబీమా ఎందుకివ్వరని ప్రశ్నించారు. రైతుకు వయోపరిమితి పెట్టడమేంటని మండిపడ్డారు. దీనిపై కోర్టులో తేల్చుకుంటామని స్పష్టం చేశారు. కోర్టు మొట్టికాయలు వేస్తేనే కేసీఆర్ స్పందిస్తాడన్నారు. కౌలు రైతులకు ధీమా కరువైందన్నారు. బంగారు తెలంగాణ కాదు.. బతుకే లేని తెలంగాణగా మారుతోందని చెప్పారు. కేసీఆర్ కు తెలంగాణ సెంటిమెంట్ పిచ్చి.. బీజేపీకి మత రాజకీయాల పిచ్చి ఉందని పేర్కొన్నారు. కౌలు రైతు కూడా ముమ్మాటికీ రైతేనని.. వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని షర్మిల అన్నారు. బంగారు తెలంగాణలా.. బంగారు భారత్ చేస్తామన్న కేసీఆర్ వ్యాఖ్యలపై ఆమె ÷ర్ అయ్యారు. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోందన్నారు. తెలంగాణలో గుడులు ఎక్కువ ఉన్నాయా, వైన్ షాపులు ఎక్కువ ఉన్నాయా అని ప్రశ్నించారు. మద్యం అమ్మకపోతే రాష్ట్రం నడవని పరిస్థితిలో ఉందన్నారు. కేసీఆర్ నాలుగు లక్షల కోట్ల అప్పులు చేశారని.. రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై రూ.4 లక్షల అప్పు ఉందన్నారు. ప్రతి రైతుకు కనీసం రూ.2 లక్షల అప్పు ఉందన్న షర్మిల.. అప్పులు కట్టలేకే అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని వివరించారు.

## మరో మూడు రాఫెల్ విమానాలు రాక

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23: మరో మూడు రాఫెల్ యుద్ధ విమానాలు భారత్ చేరాయి. ఫ్రాన్స్ ఎయిర్‌బేస్ నుంచి మంగళవారం ఇవి టేకాఫ్ అయ్యాయి. పలు గంటలు ఏక ధాటిగా ఎగిరి మంగళవారం సాయంత్రం దేశంలో ల్యాండ్ అయ్యాయి. కాగా, ఈ మూడు రాఫెల్ యుద్ధ విమానాలకు యూఏఈ ఎయిర్‌ఫోర్స్ విమానాలు మార్గమధ్యలో ఇంధనం నింపి సహకరించాయని భారత వాయు సేన (ఐఏఎఫ్) బుధవారం తెలిపింది. తాజాగా మరో మూడు



రాఫెల్ యుద్ధ విమానాల రాకతో దేశంలో వీటి సంఖ్య 35కు చేరింది. 2016 సెప్టెంబర్‌లో సుమారు 50 వేల కోట్ల వ్యయంతో 36 అత్యాధునిక రాఫెల్ జెట్ ÷ైటర్స్ కొనుగోలుకు ఫ్రాన్స్‌తో మోదీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. ఇందులో భాగంగా ఇప్పటి వరకు 35 రాఫెల్స్ సరఫరా అయ్యాయి. రెండు రాఫెల్స్ స్క్వాడ్రన్లను భారత వాయు సేన ఏర్పాటు చేసింది. మరోవైపు ఆర్డర్‌లో చివరిదైన 36వ రాఫెల్ జెట్ ÷ైటర్ మరి కొన్ని వారాల్లో ఫ్రాన్స్ నుంచి భారత్‌కు చేరుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటి వరకు చేరిన 35 రాఫెల్ యుద్ధ విమానాల్లో 30 ÷ైటర్ జెట్లు ఫ్రాన్స్ నుంచి టేకాఫ్ అనంతరం నేరుగా దేశంలో ల్యాండ్ అయ్యాయని వెల్లడించాయి. కాగా, రాఫెల్ డీల్‌లో భారీగా అవినీతి జరిగిందంటూ విదేశీ మీడియా సంస్థలు పలు కథనాలు ప్రచురించాయి. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ రాఫెల్స్ అవినీతిపై సుప్రీంకోర్టును ఆశ్రయించినా ప్రయోజనం లేకపోయింది.

## టూరిజం కోసం లక్షకోట్లు తగలేశారు

### మల్లన్నసాగర్ పేరుతో డబ్బులు వృధా
### మండిపడ్డ కాంగ్రెస్ నేత పొన్నాల

హైదరాబాద్,ఫిబ్రవరి23:కేసీఆర్ ప్రభుత్వంపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య నిప్పులు చెరిగారు. మల్లన్న సాగర్ ను సీఎం కేసీఆర్ ప్రజలకు కాకుండా కల్వకుంట్ల కుటుంబానికి అంకితం చేశారన్నారు. మసిపూసి మారెడు కాయ చందంగా కేసీఆర్ వ్యవహరించారు. కాళేశ్వరం నుంచి వర్షాకాలంలో మల్లన్న సాగర్ కు చుక్క రాదు. కాళేశ్వరం నుంచి మల్లన్న సాగర్ కు నీళ్లు రావడానికి ఎన్ని రోజులు పడతాయో చెప్పాలన్నారు. ఒక టూరిజం స్పాట్ కోసం లక్ష కోట్ల రూపాయల ఖర్చు చేశారు. సాంకేతికంగా ఎత్తి పోతల పథకాల రిజర్వాయర్ల కెపాసిటీ తక్కువగా ఉంటుంది.కానీ మల్లన్న సాగర్ 50 టీఎంసీ లతో సాంకేతికతకు తిలోదకాలు ఇచ్చారు. మైదాన ప్రాంతంలో కట్టిన రిజర్వాయర్ భవిష్యత్తు లో ప్రమాదం వాటిల్లితే.. జరిగే నష్టం ఊహించలేం. కాళేశ్వరం వల్ల ఇప్పటి వరకు ఏమాత్రం ఉపయోగం లేదు. ఎత్తిపోసిన నీళ్లు మళ్లీ సముద్రం పాలు చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకపోతే కోర్టులలో కేసులు ఎందుకు పడ్డాయన్నారు. గోదావరి జలాలతో సస్యశ్యామలం చేసేది



ఎల్లంపల్లి ప్రాజెక్టు కాంగ్రెస్ హయాంలో నిర్మాణం చేశామనే .. ఇప్పటి వరకు ఎల్లంపల్లిని జాతికి అంకితం చేయడం లేదని పొన్నాల విమర్శించారు. భూ నిర్వాసితులకు న్యాయం చేసేటట్లయితే.. 2013 చట్టానికి ఎందుకు తూట్లు పొడిచావని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ చేశానని చెప్పడం పచ్చి అబద్ధం చెబుతున్నారని మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. దక్షిణ తెలంగాణ దౌర్భాగ్యమైన పరిస్థితుల్లో ఉందని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రాణహిత చేవెళ్ల క్లోజ్ చేశారని ఆయన విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తి పోతలను ఆపేశారు. పాలమూరు రంగారెడ్డి అలైన్మెంట్ మార్చి .. ఈ ప్రాంతానికి అన్యాయం చేశారు అని ఆయన అన్నారు. వికారాబాద్ ను ఔషధ నగరం చేస్తానని మాయమాటలు చెప్పారని ఆయన ఆరోపించారు. ఈ అన్యాయాలపై 26న బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. అనంతరం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. మన ఊరు- మన పోరు పేరుతో ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పోరాటం చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ నెల 26న పరిగిలో భారీ బహిరంగ పెడుతున్నామన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయం, మోసాలపై సమరశంఖం పూరిస్తామన్నారు. ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు పనులను నిలిపేశారని, సోనియా గాంధీ తెలంగాణను సంపన్న రాష్ట్రం ఇస్తే.. ఈ రోజు అప్పులమయం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు న్యాయం జరిగిందని, రంగారెడ్డి జిల్లాకు సీఎం కేసీఆర్ తీరని అన్యాయం చేశారన్నారు.

## ప్రత్యక్ష పరీక్షల రద్దు పిటిషన్ కొట్టివేత

మొదటిపేజీ తరువాయి..

అభిప్రాయపడింది. ఇలాంటివి సంప్రదాయంగా మారకూడదని సూచించింది. అధికారులు ఇప్పటికే పరీక్షల తేదీలు ప్రకటించి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసే పనిలో ఉన్నారన్న ధర్మాసనం.. ఎగ్జామ్ డేట్స్ తో ఇబ్బందులుంటే వారిని సంప్రదించవచ్చని సూచించింది. అన్ని రాష్ట్ర బోర్డులు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ, ఓపెన్ స్కూలింగ్ ద్వారా నిర్వహించే 10, 12 తరగతుల ఆఫ్‌లైన్ పరీక్షలు రద్దు చేయాలంటూ 15 రాష్ట్రాల విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఆఫ్‌లైన్ పరీక్షల బదులు ప్రత్యామ్నాయ విధానంలో అసెస్‌మెంట్ నిర్వహించి ఫలితాలు ప్రకటించేలా ఆదేశాలివ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం పిటిషన్ కొట్టివేసింది. గతేడాది కరోనా సెకండ్ వేవ్ కారణంగా సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సహా పలు రాష్ట్రాల ఎడ్యుకేషన్ బోర్డులు 10,12వ తరగతి పరీక్షలు రద్దు చేశాయి. ఈ ఏడాది వైరస్ ఉధృతి తగ్గుముఖం పట్టడంతో పరీక్షల నిర్వాహణకు ఏర్పాట్లు చేస్తున్నారు. సీబీఎస్ఈ ఈ ఏడాది నుంచి సెమిస్టర్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది. 10, 12వ క్లాస్ సెకండ్ సెమిస్టర్ ఎగ్జామ్స్ ఏప్రిల్ 26నుంచి నిర్వహించేందుకు సిద్ధమైంది.

## వేల కోట్లు కట్టించాం

మొదటిపేజీ తరువాయి..

కింద కోర్టు జారీ చేసిన ఆదేశం ప్రకారం విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, చోక్సీల కేసుల్లో ఇప్పటివరకు రూ.18,000 కోట్ల విలువైన ఆస్తులను అటాచ్ చేసింది. డిసెంబరులోనే ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ జూలై నాటికి బ్యాంకులు మూడు కేసులలో తమ ఆస్తులను విక్రయించడం ద్వారా రూ. 13,109 కోట్ల మొత్తాన్ని రికవరీ చేశాయని తెలియజేశారు. తాజా రికవరీలో బ్యాంకులు రూ.792 కోట్లు వెనక్కి తీసుకున్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం, ఎస్సీ ముందు పెండింగ్ లో ఉన్న %ూమీూా% కేసుల్లోని నేరాల్లో మొత్తం రూ. 67 వేల కోట్లు ఉన్నట్లు అంచనా. నేరాలను దర్యాప్తు చేయడం, స్వాధీనం చేసుకోవడం, అటాచ్ మెంట్ కోసం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కు విస్తృత అధికారాలపై సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్ లను సుప్రీంకోర్టు విచారిస్తున్న సంగతి తెలిసిందే. భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయల అప్పులు ఎగ్గొట్టి విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీలు విదేశాలకు పారిపోయిన విషయం తెలిసిందే. నీరవ్ మోదీ, విజయ్ మాల్యా పరారైన ఆర్థిక నేరగాళ్ళు అని ముంబైలోని మనీలాండరింగ్ నిరోధక న్యాయస్థానం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే వీరికి సంబంధించ ఆస్తులను గతంలో ఈడీ సీజ్ చేసింది.మనీలాండరింగ్ నిరోధక చట్టం(%ూమీూా%)కింద ఈ ముగ్గురికి సంబంధించి రూ. 18,170.02 కోట్లను ఈడీ గతంలో సీజ్ చేసింది. ఇందులో రూ. 969 కోట్ల విలువైన ఆస్తులు విదేశాల్లో ఉన్నాయి. బ్యాంకులకు వీరు చెల్లించాల్సిన బకాయిల్లో ఈ ఆస్తుల విలువ 80.45 శాతంగా ఉంది. ఆస్తుల బదిలీ వల్ల బ్యాంకులకు సగం మేర రుణాలను రాబట్టుకునే అవకాశం ఉంటుంది.

## అటల్ ఇన్నోవేషన్ కింద తొర్రూరు ఎంపిక

### యువశాస్త్రవేత్తల తయారీకి ఎంతో ఉపయోగం
### ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రమాణంలో పాల్గొన్న ఎర్రబెల్లి

మహబూబాబాద్,ఫిబ్రవరి23: విద్యార్థులకు వారికి నైపుణ్యం ఉన్న అంశాలపై శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలోని సృజనాత్మక శక్తిని వెలికి తీయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ పథకంలో భాగంగా ఎంపికైన తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్ ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, నీతి ఆయోగ్ కింద దేశంలో అటల్ ఇన్నోవేషన్ మిషన్ ని నెలకొల్పింది. యువ శాస్త్రవేత్తలను తయారు చేయడానికి ఈ మిషన్ ద్వారా దేశంలో 9వేల 500 అటల్ టింకరింగ్ ల్యాబ్ లను నెలకొల్పారు. ఒక్కో ల్యాబ్ విలువ 20 లక్షలుంటుందన్నారు. మహబూబాబాద్ జిల్లాలో మొత్తం ఐదు పాఠశాలలు ఈ పథకం ఎంపికయ్యాయని చెప్పారు. మూడు ప్రభుత్వ పాఠశాలలు రెండు ప్రైవేట్ పాఠశాలలు ఈ జాబితాలో ఉండగా తొర్రూరు ప్రభుత్వ పాఠశాల కూడా అటల్ ఇన్నోవేషన్ మిషన్ కు ఎంపిక అవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం అన్నారు. జిల్లాలో ఈ పథకం మూడు ప్రభుత్వ పాఠశాలలు, రెండు ప్రైవేట్ పాఠశాలలు ఈ జాబితాలో ఉన్నాయన్నారు. కాగా తొర్రూరు ప్రభుత్వ పాఠశాల కూడా అటల్ ఇన్నోవేషన్ మిషన్‌కు ఎంపిక కావడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం అన్నారు. అటల్ ఇన్నోవేషన్ మిషన్ పథకం ద్వారా మన ప్రాంతానికి చెందిన విద్యార్థులు భావితరాలకు ఆదర్శంగా శాస్త్రవేత్తలుగా తయారై ఈ ప్రపంచాన్ని మరింత సమర్థవంతంగా సానుకూలంగా అందరికీ అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే వరంగల్, మహబూబాబాద్, సూర్యాపేటల మధ్య తొర్రూరు మంచి వ్యాపార కేంద్రంగా ఎదిగిందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..2006 లో తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పడింది. అంతకు 30 ఏండ్ల ముందే వర్తక సంఘంగా, తర్వాత మర్చంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తొర్రూరు ఏర్పడింద న్నారు. సభ్యుల సంఖ్యను పెంచుకుంటూ ఇవ్వాళ 380 మంది సభ్యులతో విస్తరించిందన్నారు. తొర్రూరు ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర అధ్యక్షులు, బిబతితిటఇ చైర్మన్ అమరవాది లక్ష్మీ నారాయణ, తొర్రూరు ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మచ్చ సురేష్, ప్రధాన కార్యదర్శి బొనగిరి శంకర్, కోశాధికారి చిడురాల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఒమిక్రాన్ సైలెంట్ కిల్లర్

### అప్రమత్తంగా ఉండాలి
### 25 రోజులు అవుతున్నా ఇబ్బంది పడుతున్నా
### ఒమిక్రాన్‌పై చీఫ్‌జస్టిస్ రమణ కీలకవ్యాఖ్యలు

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23: ఒమిక్రాన్ పైచీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త వేరియంట్ ఒమిక్రాన్‌ను సైలెంట్ కిల్లర్‌గా భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ అభివర్ణించారు. దీని పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఒమిక్రాన్ నుంచి కోలుకునేందుకు ఎక్కువ సమయం పడుతోందని అభిప్రయాపడ్డారు. కోవిడ్‌పై పూర్తిస్థాయిలో భౌతిక విచారణ చేపట్టాలని సుప్రీం కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ కోరగా.. జస్టిస్ ఎన్వీ రమణ ఈ కామెంట్స్ చేశారు. ఒక్కరోజులోనే 15వేల కేసులు నమోదయ్యాయని గుర్తుచేశారు. వెంటనే స్పందించిన వికాస్..అది ఒమిక్రాన్. తీవ్రత స్వల్పమే అని నివేదించారు. నేను మొదటి వేవ్‌లో బాధపడ్డాను.. కానీ నాలుగు రోజుల్లో కోలుకున్నాను. కానీ ఇప్పుడు ఈ వేవ్‌లో 25 రోజులు అవుతున్నా ఇంకా బాధపడుతున్నాను అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు. ప్రజలు త్వరగానే కొలుకుంటున్నారని న్యాయవాది వికాస్ సింగ్ కోర్టుకు తెలిపారు. ఒమిక్రాన్ వ్యాప్తి నేపథ్యంలో వర్చువల్ విచారణలను చేపట్టిన సుప్రీంకోర్టు.. వైరస్ తగ్గడంతో పాక్షికంగా భౌతిక విచారణలు నిర్వహిస్తోంది. ప్రతి బుధవారం, గురువారం భౌతిక విచారణ జరుపుతోంది. అయితే పూర్తిస్థాయిలో భౌతిక విచారణలను పునఃప్రారంభించాలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణకు సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ తాజాగా విజ్ఞప్తి చేసింది. బారో అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్.. ఒమిక్రాన్ వేరియంట్ చాలా స్వల్పమైందని ప్రస్తుతం రోజువారీ కేసులు 15 వేలకు చేరాయని అన్నారు. దీనిపై తీవ్రంగా స్పందించారు సీజేఐ ఎన్వీ రమణ. ఒమిక్రాన్ తేలికైంది కాదని, నా అనుభవపూర్వకంగా చెబుతున్నానని చెప్పారు. అయితే ఒమిక్రాన్ సైలెంట్ కిల్లర్.. నేను ఫస్ట్ వేవ్‌లో కరోనాతో నాలుగు రోజులు మాత్రమే ఇబ్బంది పడి కోలుకున్నాను.. కానీ, ప్రస్తుతం ఒమిక్రాన్ వేవ్‌లో కరోనా బారినపడి 25 రోజులు గడిచినా ఇంకా బాధపడుతూనే ఉన్నాను అని తెలిపారు. పూర్తిస్థాయి భౌతిక విచారణ గురించి వేచిచూద్దాం అని అని అన్నారు.





ఎమ్మెల్సీగా ప్రమాణం స్వీకారం చేసిన టి. భానుప్రసాద్ రావు ను వారి నివాసంలో కలిసి మొక్కను అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

## స్వర్గాన్ని తలపించేలా వైకుంఠధామం

**కరీంనగర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కరీంనగర్ మానేరు వాగు ఒడ్డున నూతన హంగులతో అత్యాధునికంగా సదుపాయాలతో నిర్మించిన వైకుంఠ ధామంను రాష్ట్ర పౌరసరఫరాలు, బీసీ సంక్షేమ మంత్రి గంగుల కమలాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ జీవితం చివరి మజిలీలో ప్రతి మనిషి చేరే వైకుంఠదామాలు సకల సౌకర్యాలతో అందరికీ ఉపయోగపడేలా ఉండాలని, వైకుంఠదామనికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ ప్రారంభోత్సవంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, డివిజన్ కార్పొరేటర్ ఆకుల పద్మ ప్రకాష్, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.




### కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్‌గా
## పులి ఆంజనేయులు గౌడ్ నియామకం

**కరీంనగర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా బీసీ సెల్ చైర్మన్ గా మరోసారి పులి ఆంజనేయులు గౌడ్ ను నియమిస్తూ కాంగ్రెస్ ఓబిసి రాష్ట్ర చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ.... తన నియామకానికి సహక రించిన మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ, చొప్పదండి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ మేడిపల్లి సత్యం, మరియు జిల్లాలోని నియోజకవర్గ బాధ్యులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరుగని పోరాటం చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



## వరి పంటలు ఎండుతున్నా ప్రభుత్వం మొద్దు నిద్ర
### - మేడిపల్లి సత్యం

**కరీంనగర్ రూరల్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** గంగాధర మండలం చర్లపల్లి అర్‌గ్రామంలోఎండిపోతున్న పంటలను రైతులతో కలిసి చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి మేడిపల్లి సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా ప్రాజెక్టులు నిర్మించి పంటపొలాలు సుభిక్షంగా



పండుతున్నాయనీ గొప్పలు చెప్పే తెరాస ప్రభుత్వం, మంత్రులకు ఎండాకాలం మొదలుకాకుండానే ఎండిపోతున్న పంటలు కనబడటం లేదని విమర్శించారు. ప్రతిరోజు ప్రాజెక్టులతో రాష్ట్ర రైతులకు మూడు కాలాలు పంటలు పండుతున్నాయి అని చెప్పే రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు పంటలు ఎందుతుంటే కనీసం రైతులను ఒదార్చే తీరిక లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకం ద్వారా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ నింపి రైతుల పంటలను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రానికి చెందిన యువకులు ధర్మపురి కేంద్రంలో జరిగే ధర్మపురి ఎమ్మెల్యే రోలింగ్ క్రికెట్ కప్ టోర్నమెంట్ లో క్రికెట్ ఆడుతున్న సందర్భంగా టీం సభ్యులకు మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి అబ్దుల్ రహమాన్ క్రికెట్ బ్యాట్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జోగినిపల్లి సుచెందర్ జట్టు కెప్టెన్ జుబేర్ క్రికెట్ ప్లేయర్ లు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ పితామహుడు సంత్ గాడ్గే బాబా

**హుజూరాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం స్వచ్ఛ భారత్ పితామహుడు సంత్ గాడ్గే 144 వ జయంతి వేడుకలను హుజురాబాద్ రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... స్వచ్ఛభారత్ పితామహుడు అని అన్నారు. పరిశుభ్రతే దైవమని ప్రవ చించిన తొలి సంఘసంస్కర్త, సామాజిక విప్లవ కారుడు అని కొనియాడారు. ఎప్పుడు చేతిలో చీపురు ఆయనకు ప్రతీకలుగా ఉండేవి అన్నారు. మహారాష్ట్ర లోని విదర్భ ప్రాంతమైన రత్నగిరి జిల్లాలో జన్మించి పేద విద్యార్థుల కోసం నూట ఇరవై ఐదు పాఠశాలలను నిర్మించిన ఘనత ఆయనదేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రజక సంఘం ప్రధాన కార్యదర్శి కొండపాక శ్రీనివాస్ కొలిపాక సారయ్య, రజక సంఘాల సమితి రాష్ట్ర యువజన అధ్యక్షుడు నిమ్మ సాయి కృష్ణ, కొలిపాక శంకర్, సురకంటి రాజమౌళి, నల్ల బాలరాజు, గోపు వెంకటేశ్వర్లు, కొలిపాక శ్రీనివాస్, సురకంటి అనిల్, వెంకీ, నాగరాజు తో పాటు యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### స్మార్ట్ కూడళ్లు, ట్రాఫిక్ సిగ్నళ్లు,
# రూ.23 కోట్లతో మార్చిలోగా టెండర్లు

**కరీంనగర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్ట ణంలో రోజురోజుకు పెరుగుతున్న జనాభాతో పాటు వాహనాలు పెరిగిపోతున్నాయి. నిత్యం ప్రధాన రహదారులపై



రద్దీగా ఉండి రాకపోకలు సాగించే ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. పది సంవత్సరాల కిందట కూడళ్ల దగ్గర ఉన్న సిగ్నల్స్ వ్యవస్థను అప్పటి పాలనాధికారి స్మితా సబర్వాల్ తొలగించారు. ఆయా కూడళ్లను స్లో అండ్ గో అనే విధానంలో కూడళ్లను భారీగా వెడల్పు చేశారు. తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గించడమే కాకుండా, వాహనాలు ఆగకుండా నెమ్మదిగా వెళ్లే విధంగా దాతల సాయంతో తీర్చిదిద్దారు. అయితే అప్పటికి ఇప్పటికీ వాహనాల సంఖ్య పెరిగాయి. కూడళ్ల దగ్గర, టీ జంక్షన్ల దగ్గర రోడ్డు క్రాసింగ్ చేయాలంటే ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలోనే కూడళ్ల సుందరీకరణ, ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు ప్రారంభించారు. నగరం లోని ప్రధాన రహదారుల కూడళ్లకు కొత్త అందాలు వచ్చేలా రూపు రేఖలు మార్చుతున్నారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో రూ. 6.50 కోట్లతో కొన్ని కూడళ్లను ఎంపిక చేశారు. నాకా చౌరస్తా, కెప్టెన్ రఘునందన్ రావు కూడలిలో పనులు జరుగు తున్నాయి. వీటితోపాటు ఇందిరాచౌక్, పద్మానగర్ జంక్షన్, ఓల్డ్ పవర్‌హౌజ్, బద్దం. ఎల్లారెడ్డి జంక్షన్, బైపాసు క్యాన్సర్ ఆసుపత్రి కూడలి ఉండగా టెండర్లు పిలువాల్సి ఉంది. గతంలోనే బస్టాండ్, అంబేద్కర్ కూడలి, మంచిర్యాల చౌరస్తా, కమాన్ చౌరస్తాలు అభివృద్ధి చేశారు. అదేవిధంగా పట్టణ ప్రగతిలో చిన్న కూడళ్లను తీసుకోవాలని భావిస్తున్నారు. అత్యాధునిక స్థాయిలో ట్రాఫిక్ సిగ్నల్స్ నగర పరిధిలో ట్రాఫిక్ తగ్గించేందుకు వీలుగా అత్యాధునిక స్థాయిలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయనున్నారు. నగరంతో పాటు సిటీ ప్రారంభంలోని కొత్తపల్లి, దుర్శేడ్ ప్రాంతాల్లో కూడా వీటిని ప్రతిపాదిస్తున్నారు. మొత్తం 42 చోట్ల స్థలాలు ఎంపిక చేశారు. దీనికోసం రూ. 23 కోట్లు కేటాయించారు. మొత్తం 22 చోట్ల సిగ్నల్స్ ఉండగా మరో 20 చోట్ల హెచ్చరిక సిగ్నల్స్ ఉండనున్నట్లు సమాచారం. ఇవన్నీ ఆటోమెటిక్ గా పనిచేయనున్నాయి. సమయం, రద్దీని బట్టీ ట్రాఫిక్ నియంత్రించుకునే వీలుంది. వాహననెంబర్ కనిపించేలా, సిగ్నల్ జంపింగ్ వంటివి గుర్తిస్తారు. కమాండ్ కంట్రోల్ అనుసంధానం చీమ చిటుకుమన్నా తెలుసుకునే స్థాయిలో సాంకేతికను ఉపయోగించుకునేలా వ్యవస్థను స్మార్ట్సిటీలో రూపొందిస్తున్నారు. దీనికోసం రూ. 28 కోట్లతో సీసీటీవీ సర్వేలెన్స్, రూ. 26 కోట్లతో కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు చేపట్టారు. స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేస్తారు. ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో ఉన్న సీసీ కెమెరాల ద్వారా నగరవ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షించవచ్చు ముఖ్యంగా ట్రాఫిక్, శాని టేషన్ వాహనాలు, రహదారులకు ఇరువైపులా చెత్త పేరుకు పోవడం, స్మార్ట్ పోల్స్ ను కూడళ్ల దగ్గర నిర్మించడంతో స్క్రీన్ ద్వారా ప్రచారాలు, సమాచారాన్ని తెలిపే వీలు కలుగుతోంది.

## దళిత బంధు యూనిట్ల ఎంపిక స్వేచ్ఛాయుతం
### - జిల్లా కలెక్టర్ రవి గుగులోత్

**ధర్మపురి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** రాష్ట్రంలో ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన దళిత బందు పథక సంబంధ యూనిట్ల ఎంపిక స్వేచ్ఛాయుతమని, లబ్ధిదారుని ఇష్ట ప్రకారమే ఎంపిక చేసుకునే వెసులు బాటు ఉందని జగిత్యాల కలెక్టర్ గుగులోత్ రవి అన్నారు. ధర్మపురి నియోజకవర్గం పరిధిలో దళిత



బంధులో ఎంపిక చేసిన 81 మంది లబ్దిదారులకు వారి కుటుంబ సభ్యులతో ఎం.పి.డి.ఓ. కార్యాలయం, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలలో దళిత బంధు యూనిట్ల ఎంపిక పై బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ రవి మాట్లాడుతూ ఆర్థికంగా దళితులు స్వావలంబన సాధించాలని సీఎం కేసీఆర్ దళిత బంధు పథకంకు రూప కల్పన చేశారన్నారు.

మొదటి సంవత్సరం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పైలెట్ ప్రాజెక్టు కింద 100 మంది లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, వారికి ఆసక్తి ఉన్న యూనిట్ల వివరాలను సేకరించామని తెలిపారు. వ్యవసాయ ఆధారిత, రవాణా సంబంధిత, ఉత్పత్తి, రిటైల్ వ్యాపారం, హెూల్ సేల్ దుకాణాలు, సర్వీసుల వంటి మొదలగు యూనిట్ల ఎంపిక పై లబ్ధిదారులకు అందులోని విజయాలు అపజయాలు తెలుపుతూ వేరువేరుగా లాభసాటి అంశాలపై అవగాహన కల్పించారు. యూనిట్ల ఏర్పాటు నుంచి ఉత్పత్తి రవాణా మార్కెటింగ్ తదితర అంశాలపై లబ్ధిదారులకు అధికారులు పూర్తి అవగాహన కల్పించారు. జిల్లాలో రవాణా యూనిట్ల పై డిమాండ్ ఉన్న లాభసాటి యూనిట్లను ఎంపిక చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రతి లబ్దిదారుల పేరు మీద నూతన బ్యాంకు ఖాతా ప్రారంభించిందని, ప్రతీ ఖాతాలో రూ.10 లక్షలను ప్రభుత్వం జమ చేస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. యూనిట్ల విలువల ఆధారంగా ఒక లబ్దిదారుడు 2 లేదా 3 యూనిట్లను సైతం ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ స్పష్టం చేశారు. 2 లేదా 3 లబ్ధిదారులు కలిసి పెద్ద యూనిట్ సైతం ఏర్పాటు చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. యూనిట్ల వివరాలు అధికారులు వివరిస్తారని, వాటిని పరిశీలించి ఆసక్తి, పూర్వ అనుభవం, నైపుణ్యం ఉన్న యూనిట్లను ఎంపిక చేసుకోవాలని సూచించారు. యూనిట్ ఎంపిక చివరి నిర్ణయం లబ్ధిదారుడి దేనని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించిన రూ.10 లక్షల నగదు లో రూ.9.9 లక్షల నిధులను యూనిట్ ఏర్పాటు సమయంలో విడుదల చేస్తూ, 10 వేలకు ప్రభుత్వ మరో 10 వేలు కలిపి దళిత రక్షణ నిధిని ఏర్పాటు చేస్తుందని, ప్రమాదవశాత్తు ఆపద వస్తే ఈ నిధుల నుండి సహాయం అందిస్తామని కలెక్టర్ రవి వివరించారు. ఈడి ఎస్సి కార్పొరేషన్ లక్ష్మీనారాయణ, గ్రామీణాభివృద్ధి అధికారి వినోద్ కుమార్, జిల్లా సివిల్ సప్లై అధికారి చందన్ కుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి భిక్షపతి, సంక్షేమ అధికారి నరేశ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ, రవాణా అధికారులు, ఎంపీడీవో, తహసిల్దార్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఈనెల 28న స్టేషన్ ఘన్‌పూర్‌లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర స్థాయి సదస్సు

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** ఈనెల 28వ తేదీన స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు చిలుక రవీందర్ మాదిగ అన్నారు. లింగాల ఘనపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల స్థాయి సమావేశానికి



ఎం.ఆర్.పి.ఎస్ బాధ్యులు మేడ శ్రీనివాస్ మాదిగ అధ్యక్షత వహించగా ఎం.ఎస్.పి. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కో- ఆర్డినేటర్ సందేన రవీందర్ మాదిగ, మాదిగ మహిళా సమైక్య జనగామ జిల్లా అధ్యక్షురాలు కానుగంటి కవిత మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అంజయ్యతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.

ఈ సదస్సును విజయవంతం చేసేందుకు అన్ని కుల, ప్రజా, విద్యార్థి ఉద్యోగ, మేధావి వర్గాలను సమాయత్తం చేసి రాజ్యాంగ పరిరక్షణ పోరాటంలో భాగస్వాములను చేసేందుకు ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నాయకత్వం అంతా శ్రమించాలని కోరారు. భారత దేశ సమగ్రతకు మానవాళి నడవడికకు మార్గం పరిపాలనా వ్యవస్థకు ప్రాణం భారత రాజ్యాంగమేనని, అలాంటి అత్యున్న తమైన భారత రాజ్యాంగాన్ని అవమానించేలా చేసిన ముఖ్య మంత్రి కేసీఆర్ అహంకారపూరిత వ్యాఖ్యలను ఉపసంహరించు కొని బహిరంగ క్షమాపణలు చెప్పాలని అన్నారు. రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అంబేద్కర్ పేరును కనుమరుగు చేసే కుట్రలో భాగంగానే రాజ్యాంగం మారాలి కొత్త రాజ్యాంగం రావాలి అని కెసిఆర్ మాట్లాడుతున్నారని, రాజ్యాంగంలో అన్ని సవరణలకు ప్రజా ఆమోదం లేని చట్టాల రద్దుకు కొత్త చట్టాల కల్పనకు అన్నిటికీ అవకాశం ఉన్నా కూడా వాటిని పట్టించుకోకుండా వ్యాఖ్యలు చేయడం దానిలో భాగమేనని అన్నారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో రాజ్యాంగ రక్షణకు వివిధ రాజకీయ పక్షాలు, ప్రొఫెసర్లు, కుల, ప్రజా విద్యార్థి, ఉద్యోగ, మేధావి సంఘాల బాధితులతో కలిసి రాజ్యాంగ పరి రక్షణ వేదికను ఏర్పాటు చేశామని, దాని ద్వారా తీసుకోవాల్సిన ఉద్యమ కార్యాచరణ నిర్మాణము చైతన్యము తదితర అనేక అంశాలపై చర్చించు కోవడానికి ఏ ఈ నెల 28న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామని, ముఖ్యఅతిథిగా మహా జన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ, తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్, బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, మాల మహానాడు అధ్యక్షులు అద్దంకి దయాకర్, లంబాడి హక్కుల నేత బెల్లయ్య నాయక్, మాదిగ మేధావుల ఫోరం చైర్మన్ ప్రొఫెసర్ కాశీం, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ ముత్తయ్య పాల్గొంటారని ఈ సదస్సును విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్. మండల కన్వీనర్ గద్దం సోమరాజు,ఎం.ఎస్.ఎఫ్ మండల నాయకులూ బర్రె మల్లేష్ మాదిగ, నక్క వంశీ మాదిగ, గౌరవ అధ్యక్షులు కుంటి వెంకటయ్య, సురేశ్, బాబు పాల్గొన్నారు.

## కెసిఆర్ కిట్టు అందజేసిన సి.ఎం.కు పాలాభిషేకం

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** రాష్ట్రంలోని సర్కారు దవాఖానాల్లో ప్రసవించిన ఆడపిల్లలకు 10 లక్షల కెసిఆర్ కిట్టు అందజేసినందుకు కృతజ్ఞతగా జనగామ ముత్తిరెడ్డి సేవా సంస్థ



ఆధ్వర్యంలో బుధవారం జనగామ చౌరస్తాలో మన ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముత్తిరెడ్డి సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తాళ సురేష్ రెడ్డి మాట్లాడుతూ.... కెసిఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు ఈ దేశానికే ఆదర్శం కావాలని కొనియాడారు. ముత్తిరెడ్డి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రామ్ మనోహర్ మాట్లాడుతూ.... కెసిఆర్ రాష్ట్ర పరిపాలనతో పాటు దేశ పరిపాలన కూడా చేయాలని ఆయన కోరారు. సేవా సంస్థ అధ్యక్షులు ఎండి అన్వర్ మాట్లాడుతూ.... కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆడపిల్లలను కన్న తల్లిదండ్రులను కన్నీళ్లు తుడిచే విధంగా ఉన్నాయని అన్నారు. సేవాసంస్థ వర్కింగ్ ప్రెసిడెంట్ తిప్పారపు విజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని, మొన్న జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో కెసిఆర్ ఆదర్శంగా తీసుకుని ఇక్కడ సంక్షేమ పథకాలు కాపీ కొట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం డి అబ్బాస్, ఉపాధ్యక్షులు సింహాద్రి, మల్లికార్జున్, కోశాధికారి పండుగ నరేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లిగారి రాజు, తిప్పారపు ఆనంద్, బక్క లక్ష్మణ్, మిద్దెపాక లెనిన్, మహేందర్, మైనార్టీ అధ్యక్షుడు సలీం హమీద్ పాల్గొన్నారు.



## న్యాయవాది ఎండీ అక్బర్‌ను సన్మానం

**కొడిమ్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలంలోని హిమ్మత్ రావు పేట్ గ్రామంలో ఇటీవలే ఏల్.ఏల్.బి. పూర్తి చేసుకొని తెలంగాణా హైకోర్టు హైదరాబాద్ లో న్యాయవాద పట్టా పొందిన టీఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ను ఈ రోజు పునుగోటి కృష్ణారావు శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తిర్మలాపూర్ సింగిల్ విండో చైర్మన్ పోలు రాజేందర్, రైతు విభాగం అధ్యక్షులు బండి రాజేందర్, ఉపసర్పంచ్ ఐలయ్య టీఆర్ఎస్వి ఉపాధ్యక్షులు ఎస్ వేణు, నాయకులు నిలగిరి విద్యాసాగర్ రావు, బోలుమల్ల గంగరాజం, భాస్కర్, కొక్కుల భాస్కర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కబడ్డి మండల జట్టు ఎంపిక

**ధర్మపురి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** ప్రభుత్వ కళాశాల మైదానంలో నిర్వహించిన ధర్మపురి మండల స్థాయి కబడ్డీ సెలక్షన్స్ కార్యక్రమ ముఖ్యఅతిథి



మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ బాబు కౌన్సిలర్ తరాల కార్తీక్ ధర్మపురి మండల కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆకుల రాజేష్, ప్రధాన కార్యదర్శి ముక్కెర బానేష్, టిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ గోల్ల మల్లేష్, మరియు పిడి లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర స్థాయి సదస్సు

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర స్థాయి సదస్సు ఈనెల 28న స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో జఫర్ గడ్ రోడ్ పద్మావతి గార్డెన్‌లో జరుగుతుందని ఎం.ఆర్.పి.ఎస్, ఎం.ఎస్.ఎఫ్. జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్‌పూర్ మండలంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగాన్ని అవమాన పరిచే విధంగా వ్యవహరిస్తున్న కె.సి.ఆర్. బేషరతుగా క్షమాపణ



చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ పోరాటంలో అన్ని వర్గాలను భాగస్వాములను చేయాలనే దానితో రాష్ట్రస్థాయి సదస్సు ఎర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు మందకృష్ణ మాదిగ ప్రొఫెసర్ కోదండరాం, జాజుల శ్రీనివాస్ గౌడ్, అద్దంకి దయాకర్, బెల్లయ్య నాయక్, అన్నికుల ప్రజా, విద్యార్థి, ఉద్యోగ, మేధావి వర్గాల నేతలు హజరౌతారని నర్సయ్య తెలిపారు.

### తెలంగాణలో టిఆర్ఎస్‌కు
## ప్రత్యామ్నాయం బీజేపీయే
### - డా. ఆరుట్ల దశమంత రెడ్డి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** రాబోయే రోజులు అన్ని బీజేపీయేనని,తెలంగాణలో టిఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం బీజేపీ యేనని బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఆరుట్ల దశమంతరెడ్డి అన్నారు. జనగామ జిల్లా బిజెపి కార్యాలయంలో బుధవారం జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని మాట్లాడారు. సంస్థాగతంగా పార్టీ అభివృద్ధికి



కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జనగామ జిల్లా ఇంచార్జి పాపారావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.వి.ఎల్.ఎ. రెడ్డి, సిరికొండ విద్యాసాగర్ రెడ్డి, ఉడుగుల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకురాలు గాడి పల్లి ప్రేమలతా రెడ్డి, జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, శివరాజ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, దళిత మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోట్ల శ్రీనివాస్, గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవయ్య, మండల అధ్యక్షులు జిల్లా ఆఫీసు బేరర్లు పాల్గొన్నారు.

## అధైర్యపడొద్దు, అండగా ఉంటా

**చిగురుమామిడి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండలం లో మహ్మదాపూర్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన అల్లా వనవ్వ ఇటీవల అనారోగ్యం తో మృతి మృతి చెందారన్న విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి గారు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న తను మరణించడం వల్ల తన ఇద్దరు ఆడబిడ్డలు అనాథలు అయ్యారు. ఈ



కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. వీరి వెంట మంజులక్క యువసేన సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం మండలానికి బదిలీపై కొత్తగా వచ్చిన ఎమ్మార్వో మహేశ్వర్ కు, శాలువా కప్పి ఘనంగా సన్మానం చేసిన టిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ జంగా స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దోమకొండ చిన్న రాజన్న, నాయకులు దొంతుల తుకారాం, విజయ్

# ధరలు పెంచడమే జాతీయవాదమా ?

దేశాభివృద్ధిలో ఆర్థిక విధానాలకంటే మత తత్వమే ప్రధానమని, జాతీయవాదులు కానీ వారు భారతీయులే కాదనే రీతిలో దిమ్మదిరిగే ప్రచారం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం అంతా దేశద్రోహుల పార్టీ అనే రీతిలో ప్రచారం చేసి అధికారంలోకి వచ్చిన బిజెపి, సామాన్యుల ఆర్థిక మూలాలను దెబ్బదీసి, పెట్టుబడిదారులకు అనువైన ఆర్థిక విధానాలను అమలుచేయడం జాతీయవాదమా? ఆలోచించండి.

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ?...అన్నట్లుగా ఎడాపెడా వాయింపులతో ప్రజలకు చుక్కలు చూపుతున్నారు. సోషల్ డియాలో అహో ఓహో అంటూ చేస్తున్న ప్రచారాలు చూస్తుంటే భారతదేశం ఇంత అభివృద్ధి సాధించిందా అన్న భ్రమలు కలుగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఎలా ఉన్నా మోడీ తీరుపై ప్రజల్లో మాత్రం భ్రమలు తొలిగాయి. రాజు తలచుకుంటే ఏదైనా చేస్తాడు. మంచి అనుకుంటే మంచి..చెడు అనుకుంటే చెడు..తను కోరుకున్నది అనుకుంటే అదే అన్న చందంగా మోడీ పాలన సాగుతోంది. అతడికి ప్రజల బాగోగులు ..వారి కష్ట సుఖాలు పట్టడం లేదు... ప్రజలు ఏమైతే మనకేంటని అనుకునే నాయకులు ఉన్నంత వరకు వారు ఆలోచనలు భిన్నంగా ఉంటాయి. ఇప్పుడు ప్రధాని మోడీ తీరు కూడా అలాగే ఉంది. సామాన్యులు..మధ్యతరగతి ప్రజల పరిస్థితి పెనం మీంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది. ఇకపోతే ఇటీవలి కాలంలో వరుసగా పెరుగుతున్న పెట్రో ధరలతో సామాన్యులు బతకడం ఎలా అన్న భయంలో పడ్డారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలతో ఆగిన ధరల దాడి ఇప్పుడు ఏకంగా పది రూపాయలకు పెరుగుతాయన్న వార్తలు అప్పుడే భయానికి గురి చేస్తోంది.

ఏ ముహుర్తాన మోడీ ఢిల్లీలో అడుగు పెట్టాడో కానీ ప్రజలకు రంగుల చిత్రం చూపాడు. బిజెపిని చాప చుట్టేసి తన చంకన పెట్టుకున్నాడు. బిజెపికి పెద్దలు అన్న వారు లేకుండా చేసారు. చాయ్‌వాలా ప్రధాని కాబోతున్నాడని అంతా భ్రమించారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి ప్రధాని అయితే..అది కూడా బిజెపి నుంచి అయితే అంతా మంచే జరుగుతుందని భావించారు. వరుసగా రెండోసారీ పట్టం కట్టారు. కానీ మోడీ చేస్తున్న విన్యాసాలు చూస్తుంటే ..కేవలం గుజరాత్ అండ్ కో అధికారం చెలాయిస్తోంది. గుజరాత్ వ్యాపారు లకు మేలు జరిగే నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజలను పట్టించుకోకుండా తనపని తాను చేసకుంటూ అధికారం నిలుపుకునే ప్రక్రియలో ఆరితేరారు. అధికారాన్ని నిలుపుకోవడానికి ప్రత్యర్థి పార్టీలను పూర్తిగా దెబ్బతీసారు. బ్యాంకులు దివాలా తీసి..వేలకోట్లు ముంచిన వారు విదేశాల్లో హాయిగా సముద్ర తీరాల్లో సేదదీరుతున్నారు. దేశంలో ముంచేవారు ముంచుతున్నారు. బ్యాంకులు ప్రజలను ముంచేలా ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. మోడీ అధికారంలోకి వచ్చిన ఏడేళ్లలో ప్రజలకు ఫలానా మేలు జరిగిందన్న దాఖలా లేదు.

మార్చి 7న ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో ధరల మోత తప్పేలా లేదు. ఉక్రెయిన్ యుద్ధమేఘాలు చూపి మళ్లీ పెంచేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. పెట్రో ధరలకు కూడా గత ప్రభుత్వాలను నింది స్తున్నారు. గతంలో పెట్రో ధరలు పెరగ్గానే లెఫ్ట్ పార్టీల నేతలు సహా అంతా రోడ్డెక్కే వారు. ఎడ్లబండ్లు బయలుదేరేవి. కానీ ప్రజలు, పార్టీలు అలసి పోయాయి. మోడీకి ఇది కూడా బాగా కలసి వస్తున్న అంశంగా చూడాలి. పెట్రోధరలు పెరుగుతున్నా తమకేమీ పట్టనట్లుగా ప్రజలు అసహనంగానే జీవితం సాగిస్తున్న తీరు ఆశ్చర్యం కలిగిస్తున్నది. ధరలు పెరగడాన్ని మోడీ, నిర్మలా సీతారామన్ తదితరులు సమర్థించుకుం టున్నారు. మన చేతుల్లో ఏమీ లేదంటున్నారు. విదేశాల నుంచి మనం ఆయిల్ దిగుమతి చేసుకుంటు న్నాం కనుక..ధరలతో పాలకులకు సంబంధం



లేదన్న వాదనను బాగా ప్రచారం చేస్తున్నారు. పెట్రోధరల ప్రభావం సమస్త జీవన రంగాలపైనా పడుతున్నా ప్రజలు భరిస్తున్నారు. పెట్రో ధరల పెంపు ద్వారా నిత్యావసర సరుకులు, రవాణా వ్యవస్థలు భారం అవుతున్నా భరించాడం మన విధి అన్న రీతిలో సాగుతున్నారు. ఈ విషయంలో మోడీ ధోరణి మాత్రం నిరంకుశంగా ఉ ంటోంది. విమానయాన రంగం కరోనా దెబ్బతో ఇప్పటికే కుదేలయ్యింది. అనేక సంస్థలు మూతపడ్డాయి. వేలాదిమంది విమానయానరంగ ఉద్యోగులు రోడ్డున పడ్డారు. వాటిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడంతో పాటు..ఉన్న ఎయిర్ ఇండియాను కూడా అప్పనంగా అమ్మకానికి పెట్టింది. మోడీ పబ్లిక్ రంగస్థంస్థలు కుదేలవుతున్నాయి. ఎల్‌ఐసి, విశాఖ ఉక్కు లాంటి సంస్థలు కనుమరుగగు కాబోతున్నాయి. వాహన ఇంధన ధరలకు పట్టపగ్గాలు లేకుండా పోవడంతో సరుకు రవాణా ఛార్జీలు భారీగా పెరిగాయి. దీంతో నిత్యావసర ధరలు భారీగా పెరుగుతున్నాయి.౹

ఎంత నిట్టూరుస్తున్నా, ప్రతిపక్షాలు ఎంతగా విమర్శలు గుప్పిస్తున్నా, పెట్రోలు ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నాయి. ధరలు పెరగడం అన్నది సహజ పరిణామం గా పాలకులు వల్లిస్తున్నారు. అంతేనా అంటే మీ హయాంలో పెంచలేదా అని కిందిస్థాయి నేతలంతా వంతపాడుతున్నారు. సాధారణంగా చమురు ఉత్పత్తుల ధరలు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలతో ముడిపడి ఉంటాయి. కానీ, కొన్ని సంవత్సరాలుగా అంతర్జాతీయ ధరలు అతి తక్కువ స్థాయిలో ఉన్నప్పటికీ భారతదేశంలో మాత్రం ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అంటే అంతర్జాతీయ స్థాయి ధరలతో మనకు సంబంధం లేదని రుజువయ్యింది. కరోనా సమయంలో అంతర్జాతీయంగా బ్యారెల్ ధరలు తగ్గినా..వినియోగం పడిపోయినా ధరలు మాత్రం దిగి రాలేదు. నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, పెట్రోలియం ఉత్పత్తుల ద్వారా ప్రత్యేక ఆదాయాన్ని సమకూర్చుకోవడం ఒక విధానంగా మారిందని ఇప్పటికే జనాలకు అర్థం అవుతోంది. దిగుమతి ధరలు తగ్గినప్పటికీ, ఆ తగ్గుదల వినియోగదారులకు చేరకుండా ఆ మేరకు పన్నులను సుంకాలను విధించడం ద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న వ్యాపార ఎత్తుగడను పాలకులు అవలంబిస్తున్నారు.

జిఎస్టీని ప్రవేశపెడుతున్న సమయంలో పన్నుల పంపకాలపై విస్తృత చర్చ జరిగింది. రాష్ట్రాలు ఆదాయం కోసం ఎక్కువగా ఆధారపడే వాటిల్లో ..ఒకటి చమురు ఉత్పత్తులు, రెండోది మద్యం. కేంద్రం విధించే ఎక్సైజ్ డ్యూటీకి అదనంగా తాము కూడా సుంకాలు విధించే అవకాశం పెట్రోల్, డీజిల్ విషయంలో ఉన్నది. మద్యం అయితే పూర్తిగా రాష్ట్ర వ్యవహారం. ఈ రెంటిని జిఎస్టి పరిధిలోకి తెస్తే, తమ ఆదాయం తగ్గి ఇబ్బందులు పడతామని రాష్ట్రాలు వాదించాయి. ఫలితంగా, మినహాయింపు పొందిన సరుకులలో పెట్రోలు, డీజిల్, మద్యం చేరాయి. పెట్రో ధరలను జిఎస్టి పరిధిలోకి వస్తే ధరలు ఇంతగా ఉండవన్న వాదన ఉంది. అయితే దీనివల్ల రాష్ట్రాలకు నేరుగా వచ్చే పెట్రో ఆదాయం పోతుందన్న వాదనతో అడ్డుకుంటున్నాయి. ప్రజలను నిట్టనిలువునా దోచుకునే పన్నులు విధానం పోవాలి. అప్పుడే ప్రజలు బతికి బట్టగలరని గుర్తించాలి.



## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# గుర్రం నడిచింది !

చాలా కాలం కిందట నర్సప్పగూడేం అనే ఊర్లో మల్లారెడ్డి అనే ఒక పెద్ద జమీందారు ఉండేవాడు. అతడు ఒక నాడు సమీపములోని హాలియా అంగట్లో ఒక మేలు జాతి గుర్రాని కొనుగోలు చేశాడు. దానికి కళ్యాణి అని పేరు పెట్టి చాలా జాగ్రత్తగా చూసుకునేవాడు. ఆ గుర్రం బాగోగుల కోసం ప్రత్యేకంగా ముత్తయ్య అనే వ్యక్తిని కూడా నియమించాడు.

కొంత కాలానికి ఎంతో అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న ఆ గుర్రం కుంటడం మొదలు పెట్టింది. జమీందారు దాన్ని ఎందరో వైద్యులకు చూపించాడు. కానీ గుర్రం కుంటడానికి గల కారణం మాత్రం ఎవరూ కనిపెట్టలేకపోయారు. దీనితో అత్యంత ప్రేమగా



చూసుకుంటున్న కళ్యాణి గురించి జమీందారుకు బెంగ ఏర్పడింది.

ఇలా కొంత కాలం గడిచాక ఆ వూరికి ఒక దేశ గురువు వచ్చాడు. అతడు మహా జ్ఞాని. అంతేకాకుండా అతనికి కొన్ని దివ్యశక్తులు ఉన్నాయన్న విషయం జమీందారుకు తెలిసింది. తన గుర్రం కుంటి తనానికి గల కారణం తెలుసుకు,ని ఏదైనా పరిష్కారం చూపిస్తాడేమోనని గురువు దగ్గరకు గుర్రాన్ని తీసుకెళ్లాడు.

జమీందారు చెప్పిన విషయమంత విని దేశ గురువు తీవ్రంగా ఆలోచిస్తూ " ఈ గుర్రాన్ని రోజూ ఆలనా పాలనా చూసుకునే వ్యక్తి ఎవరని ఆరా తీశాడు". మల్లారెడ్డి వెంటనే ముత్తయ్య ను రప్పించాడు. అతడు వస్తూ ఉండగానే చూసి " అయ్యా జమీందారు గారు! ఈ గుర్రానికి కుంటి తనం ఏదో జబ్బు వల్ల వచ్చింది కాదు. అదిగో అతన్ని చూసావా? అతడు కుంటివాడు. రోజూ తనతో ఉండే వ్యక్తిని బాగా అనుకరించడం వల్లనే అలా జరిగిందన్నది నా ఆలోచన. నీ గుర్రానికి కుంటి తనం అలవాటు పోవాలంటే దాని చూసుకునే వ్యక్తిని మార్చాలి" అన్నాడు.

వెంటనే జమీందారు తన గుర్రాన్ని చూసుకునే వ్యక్తిని మార్చాడు. మామూలుగా నడిచే వ్యక్తిని నియమించాడు. కొంత కాలానికి గుర్రం అతన్ని అనుసరించి మామూలుగా నడవడం మొదలు పెట్టింది. జమీందారు సంతోషించాడు. ముత్తయ్యను మాత్రం పనిలో నుండి తీసి వేయక, తన పెరడు లోని చెట్ల రక్షణ బాధ్యతను అప్పగించాడు.

– కోమటి రెడ్డి బుచ్చిరెడ్డి,
నల్గొండ, 9441561655

# ఆర్థికంగా రాష్ట్రాలను దెబ్బతీసే కుట్ర

### రాజకీయంగా గుప్పిట్లో పెట్టుకునే యోచన
### ప్రాంతీయ పార్టీలకు పొగపెడుతున్న మోడీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23 : ముందున్నది ముసళ్ల పండగా అన్న సామెత ఇప్పుడు మనకు అనుభవం లోకి రానుంది. ఐదురాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఫలితాలు అనుకూలంగా ఉన్నా.. లేకున్నా అనేక విధాలుగా ప్రజలు భారం మోయాల్సి రావచ్చు. ప్రధానంగా పెట్రోల్ ధరలు పెరగడం... జిఎస్టీ స్లాబులు పెరగడం లాంటివి అనివార్యం కావచ్చు. రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీసి రాజకీయంగా లబ్ధిపొందాలన్న దురాలోచనలో కేంద్రం ఉన్నట్లు కనపడుతోంది. ఇప్పటికే ఎపి ప్రభుత్వం ఈ దశకు చేరుకుంది. తెలంగాణలో కూడా ఇదే పరిస్థితి ఉంది. బయటకు కనిపించకున్నా ఆర్థికంగా అనేక రాష్ట్రాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. తము అనుకున్న రీతిలో రాష్ట్రాలను ఊబిలోకి దించి విద్యుత్, ఆర్థిక సంస్కరణలను అమలు చేయాలన్న ప్రణాళిక వేస్తున్నారు. మోడీ దృష్టిలో ఎంత మేరకు ఆదాయం రాబట్టామనే లెక్కలు వేసుకుంటున్నారు. జిఎస్టీ ఆదాయాన్ని విజయంగా చూస్తున్నారు. దీంతో ప్రజలు పడుతున్న బాధలు కనిపించడం లేదు. అయితే దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానాన్ని ప్రవేశ పెట్టాలనే ఆలోచన కాంగ్రెస్ ప్రభుత్వాల కాలం నుంచే మొదలయ్యింది. యూపిఎ హయాంలో జిఎస్టీ తీసుకుని రావాలన్న నిర్ణయాన్ని ప్రస్తుత బిజెపి పాలకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రస్తుతం ప్రధానిగా ఉ న్న మోడీ కూడా గుజరాత్ సిఎం హోదాలో తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది రాష్ట్రాల హక్కులను హరిస్తుందని, ప్రజలపై భారం పడుతుందని వాదించారు. కానీ తాను ప్రధాని అయ్యాక దీనిని బలవంతంగా ప్రజలపై రుద్దారు. ఇప్పుడు జిఎస్టీతో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామో అనుభవంలోకి వచ్చింది. ఒకేరకమైన పన్ను విధానంతో రకరకాల పన్నులు పోయి ఒకటే విధానం ఉ ంటుందని,సులభంగా కూడా ఉ ంటుందని ఆనాడు మోడీ వాదించారు. మోడీ వచ్చాక జిఎస్టీని పట్టుబట్టి అమలు చేయడంతో కేంద్రం పక్కా వ్యాపార ధోరణితో ప్రజల నుంచి ముక్కుపిండి పన్నులు వసూలు చేస్తోంది. వివిధ దేశాలలో ఒకే రకమయిన పన్ను విధానం ఉండడం ప్రపంచీకరణకు అనుకూల వాతావరణాన్ని కలిగిస్తుందన్న భావనతో, పన్ను సంస్కరణ లు మొదలయ్యాయి. కానీ అమెరికా వంటి దేశంలో కూడా జిఎస్టికి చుక్కెదు రయింది. అక్కడ వారికి ఒకే విధానం కంటె, రాష్ట్రాల ప్రతిపత్తే ముఖ్యం అన్న విధాంలో ఉన్నారు. దీర్ఘకాలం జిఎస్టిపై జరిగిన చర్చలలో రాష్ట్రాల హక్కులకు హాని కలుగకుండా సంస్కరణను ఎట్లా సాధ్యం చేయాలన్న అంశంపై వాదోపవాదాలు జరిగాయి. కొత్త విధానంలోకి మారిన వెంటనే కలిగే నష్టానికి పరిహారం చెల్లిస్తామని కేంద్రం వాగ్దానం చేసింది. జిఎస్టి విధానం అమలు మొదలైన తరువాత, కరోనా ఇబ్బందుల కాలంలోనూ పన్ను వాటా ఆదాయం గణనీ యంగా తగ్గిపోయిన సందర్భంలో పరిహారం ఇవ్వడానికి కేంద్రం ఎన్నో మెలికలు పెట్టింది. చివరకు కొంత ఇచ్చింది కానీ, ఇవ్వవలసినంత మాత్రం ఇవ్వలేదు. రాష్ట్రాలను ఇబ్బంది పెట్టడానికి ఆర్థిక కేటాయింపులను వాడడంలో ప్రస్తుత కేంద్రప్రభుత్వం రాజకీయ వ్యూహం చూపుతున్నది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రతిపక్ష రాష్ట్రాల విషయంలో నిధుల కేటాయింపులు, అనుమతుల విషయంలో పక్షపాతం చూపడం, దానికి ప్రతిస్పందనగానే ప్రాంతీయ పార్టీలు ఆవిర్భవిం చడం జరిగింది. బిజెపి ప్రభుత్వం, తీవ్రజాతీయత సహాయంతో ప్రాంతీయ శక్తులను బలహీనపరచడానికి, రాష్ట్రాలను పరాధీనం చేయడానికి ప్రయత్ని స్తున్నది. ఒకే దేశం, ఒకే పన్ను, ఒకే పరీక్ష, చివరకు ఒకే ఎన్నికల దాకా పరిస్థితి వెడుతున్నది. జిఎస్టి పరిహారం సందర్భంలో, తాము కోరుతున్న సంస్కరణలను అమలు చేయడాన్ని ఒక షరతుగా పెట్టడం చూశాం. మొత్తం ఆదాయం కేంద్రం నుంచి మాత్రమే రావలసి వస్తే, ఇక రాష్ట్రాలకు సొంత విధానాలు అంటూ ఏమీ మిగలవు. తాజాగా అలాంటి పరిస్థితులు కల్పిస్తు న్నారు. రాష్ట్రాలను ఆర్థికంగా దెబ్బతీయడం ద్వారా అక్కడ పాగా వేయాల న్నది మోడీ నేతృత్వంలోని బిజెపి ప్లాన్‌గా ఉంది. ప్రజల్లో ప్రాంతీయ పార్టీలను చులకన చేసి లేదా మరో రకంగా అధికారం కబ్జా చేయాలని చూస్తున్నారు. జిఎస్టీ సవరణలు కోరినా పట్టించుకోవడం లేదు. అలాగే ఇటీవల చేనేతపైనా భారీగా జిఎస్టీ పెంచాలని చూశారు. అయితే రాష్ట్రాలు వ్యతిరేకించడంతో వెనక్కి తగ్గారు. అయితే రాష్ట్రాలు ఆర్థికంగా దెబ్బతింటే మంచిదన్న భావనలో మోడీ ఉన్నారు. అవి ఆర్థికంగా గిలగిల కొట్టుకుంటుంటే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని..అప్పుడు అక్కడ పాగా వేయాలన్నది మోడీ వ్యూహంగా ఉంది.

# ప్రజాసేవలో మేటి మహిళ- జెట్టి

### ఫిబ్రవరి 24... జె.ఈశ్వరీబాయి వర్ధంతి

బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడలలో నడిచిన ధీర వనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా భ్యుద యం ఆమె దృక్పథం. లంచగొండి అధికారులకు సింహ స్వప్నం. భార తీయ రిపబ్లికన్ పార్టీ నాయకురా లిగా, అంబేద్కరు వాది గా, దళిత సంక్షేమ కర్తగా,సమాజ సేవకురా లిగా సుపరిచితులు. ఆమే జెట్టి ఈశ్వరీబాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం. పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవారంగంలో గణనీయ మైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరతరాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించ డానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం.

ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదు లోని చిలకల గూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామ స్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకున్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణే లోని ఒక సంపన్న కుటుంబానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీ బాయి కూతుర్ని తీసుకొని హైదరా బాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడా లోని మురికివాడలకి వెళ్లి వయోజ నులకు చదువు చెప్తానని ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు.

భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా, ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించారు. మెట్రిక్ పాసై పరోపకారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయు రాలిగా వృత్తి జీవితం ప్రారంభిం చారు.. ఆ పాఠశాలలో పనిచేస్తూనే కొందరు సంపన్న కుటుంబాల పిల్లలకు బోధనా తరగతులను నిర్వహించేవారు. స్వంత డబ్బు తోనే గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యా సంస్థలను ప్రారంభించారు. ఈశ్వరీ బాయికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. హైదరాబాదు ప్రజలతో కలిసి పనిచేయడానికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయు లయ్యారు. ఉ పాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్యక్రమా ల్లో పని చేశారు.

1951లో హైదరాబాదు - సికింద్రా బాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా. ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచి నీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పా ట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికులకు ఇళ్లస్థలాలను ఇప్పిం చారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించారు. కౌన్సిలరుగా రెండు పర్యాయాలు పని చేశారు. వెనుకటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూ ల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన



కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనునాయులతో బౌద్ధ దమ్మ దీక్ష స్వీకారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈశ్వరీబాయి నిజామా బాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడి, షెడ్యూల్డు కులాల వారికి రిజర్వు చేయబడిన ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ టి.ఎస్.సదాలక్ష్మి చేతిలో ఓడిపోయారు. 1967లో, తిరిగి అదే స్థానం నుండి పోటీ చేసి దేవాదాయ శాఖమంత్రిగా పనిచేస్తున్న సదాలక్ష్మిపై విజయం సాధించారు.

1969లో మొదలైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తొలి దశలో ఆమె చేసిన కృషి ప్రశంస నీయం. తెలంగాణ ఉద్యమం కోసం సెపరేట్ తెలంగాణ పోరాట సమితి (ఎస్‌టిపిఎస్) అనే పార్టీని స్థాపిం చారు. 1972లో తిరిగి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి సెపరేట్ తెలంగాణ పోరాట సమితి అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంది ఎల్లయ్యపై గెలిచి రెండవ సారి శాసన సభలో అడుగు పెట్టారు. ఆనాటి రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులలో తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాల కృష్ణయ్య, జి. శివయ్యల వరుసలో ఈశ్వరీబాయి కూర్చునే వారు. పది సంవత్సరాల పాటు శాసనసభలో ప్రతిపక్ష నాయకులలో ముఖ్యమైన పాత్ర వహించారు.

తెలంగాణ ప్రజా సమితికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజాసమితికి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయకులు పదవులకు ఆశపడి తెలం గాణ ఉ ద్యమానికి ద్రోహం చేశారు. ఆ సందర్భంలో ఈశ్వరీబాయి 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి'ని స్థాపించి తెలంగాణ వాదాన్ని, ఉ ద్యమాన్ని నిలబెట్టిన నిఖార్సైన తెలంగాణ వాది ఈశ్వరీబాయి. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతవరకైనా పోరాడే తత్వంగల ఈమె. ముల్కీ రూల్స్ ఉల్లంఘనను గర్హించారు.

ఇందిరాగాంధీ విధించిన ఎమ ర్జెన్సీని సైతం వ్యతిరేకించి శాసన సభ నుండి వాకౌట్ చేసి ఈశ్వరీ బాయి సంచలనం సృష్టించారు. పెద్ద మనుషుల ఒప్పందాన్ని ఉపేక్షించడాన్ని దుయ్యబట్టారు. సాంఘిక దురాచారాలైన జోగిని వ్యవస్థకు, రెండు గ్లాసుల పద్ధతికి వ్యతిరేకంగా బొజ్జా తారకం, సోద కాంతయ్యలతో కలిసి ఆమె అలుపెరుగని పోరాటం చేశారు. ఈశ్వరీబాయి కొంతకాలం మహిళా, శిశు సంక్షేమ బోర్డుకు అధ్యక్షు రాలిగా ఉన్నారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ దళిత ప్రజలు, వెనుకపడిన, బలహీ న, బడుగువర్గాల, మహిళల అభ్యు దయానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు జరిపారు. ఈశ్వరీబాయి జ్ఞాపకార్థం ట్రస్టు, నర్సింగ్ కాలేజి నిర్వహించ బడుతున్నాయి.

ఈశ్వరీబాయి ఏకైక పుత్రిక జె. గీతారెడ్డి. ఆమెను వైద్య విద్యలో పట్టభద్రురాలను చేసి, విదేశాలలో ఉన్నత చదువులు చదివించి డాక్టర్ని చేశారు. తన వలెనే తన కూతురు కూడా సమాజసేవలో పాల్గొనాలని ఆమె అభిలషించారు. గీతారెడ్డి రాష్ట్ర మంత్రిణిగా పనిచేశారు. ఈశ్వరీబాయి క్యాన్సర్ వ్యాధికి గురై 1991, ఫిబ్రవరి 24 న హైదరాబాదులో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

## జాతీయ రాజకీయాలపై కేసీఆర్ దూకుడు

### ఈ వారంలోనే ఢిల్లీకి వెళ్లే అవకాశం

హైదరాబాద్,ఫిబ్రవరి23: ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ వారంలో ఢిల్లీకి వెళ్లనున్నారు. మూడు రోజుల పాటు ఢిల్లీలో ముఖ్యమంత్రి వివిధ పార్టీల ముఖ్యనేతలను కలిసే అవకాశం వుందని పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో ముఖ్యమంత్రి ఎవరెవరరని కలుస్తారు అన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. జాతీయ రాజకీయాల్లో కీలకంగా మారాలని ఇప్పటికే భావిస్తున్న కేసీఆర్ ఢిల్లీ వేదికగా ప్రాంతీయ పార్టీల నేతలతో సమావేశం కానున్నారు. రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్ ఆఫీసర్లతో సమావేశం అవుతానని, వివిధ అంశాలపై వారితో చర్చిస్తానని కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఢిల్లీ వేదికగా కొంతమంది ఆఫీసర్లతో కూడా కేసీఆర్ సమావేశం అయ్యే అవకాశం ఉంది. రాష్ట్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయి... కేంద్రంలో పాలించిన కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రాల హక్కులు హరించడం పై సమావేశం కూడా పలువురునేతలు, అధికారులతో కానున్నారు. అదేవిధంగా ఢిల్లీ ముఖ్యమంత్రి తో పాటు పలువురు ప్రాంతీయ పార్టీల నేతలతో కలిసే అవకాశం ఉందని జోరుగా ప్రచారం జరుగుతోంది.



# పారిశుద్ధ్య నీటితోనే ఆరోగ్య సంరక్షణ

## కరోనా జాగ్రత్తలు జీవితాంతం పాటించాలి
## నేషనల్ వాష్ కాన్‌క్లేవ్‌లో ఉపరాష్ట్రపతి

చెన్నై,ఫిబ్రవరి23: స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం వంటి కనీస సౌకర్యాలను కలిపించడం ద్వారా సమాజాన్ని రోగాలబారి నుంచి కాపాడేందుకు వీలుంటుందని ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పేర్కొన్నారు. అప్పుడే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడం సాధ్యమవుతుందన్నారు. కరోనా మహమ్మారి సమయంలో మనందరికీ తరచుగా చేతులు కడుక్కోవడం అలవాటైందని, ఇకపైనా కూడా ఈ అలవాటును కొనసాగించడం ద్వారా ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు.బుధవారం చెన్నైలోని రాజ్ భవన్ నుంచి అంతర్జాల వేదిక ద్వారా నేషనల్ వాష్ (వాటర్, సానిటైజేషన్ అండ్ హైజీన్) కాన్ క్లేవ్ 2022 ను ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాల్యం నుంచే చిన్నారుల్లో ఆరోగ్యకరమైన జీవనానికి అవసరమైన అలవాట్లను పెంపొందించడంతోపాటు ఇందుకు తగినట్లుగా శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహించే వాతావరణాన్ని కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికీ ఉందన్నారు. అంగన్ వాడీలు, ప్రాథమిక పాఠశాలల నుంచే ఈ అలవాటును ప్రోత్సహించడం ద్వారా పెరిగి పెద్దయ్యాక మంచి అలవాట్లను కొనసాగించేందుకు వీలుంటుందని ఉపరాష్ట్రపతి సూచించారు.నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్, పంచాయతీ రాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్) ? హైదరాబాద్ ఆధ్వర్యంలో, కేంద్ర జలశక్తి, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖలు, యునిసెఫ్, ఇతర సంస్థల సంయుక్త సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. 'పంచాయతీల స్థాయిలో స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం, స్వచ్ఛత' అంశంపై ఈ సదస్సులో ప్రధానంగా దృష్టి కేంద్రీకరించనున్నారు.
గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన నీటిని, పారిశుద్ధ్యాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందని మరీ ముఖ్యంగా గ్రామీణ నీటి సరఫరా వ్యవస్థ విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.
ఇందుకోసం అవసరమైన అన్ని చర్యలను చేపట్టాలని ఉపరాష్ట్రపతి సూచించారు.
సమాజంలోని చివరి వ్యక్తి వరకు ఈ సౌకర్యాలు అందించినపుడే సర్వతోముఖాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. డబ్ల్యూఏఎస్‌హెచ్ (వాష్)లో పేర్కొన్న ప్రతి అంశాన్ని ప్రతి గడపకు అందించాల్సిన అవసరాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని సంబంధిత వర్గాలకు చెందిన వారు చిత్తశుద్ధితో పనిచేస్తే ఈ మైలురాయిని అధిగమించవచ్చని ఆయన సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరాకు సంబంధించిన అనుసంధానత పెరుగుతోందని, సానుకూల ఫలితాలు కూడా కనిపిస్తున్నాయన్న ఉపరాష్ట్రపతి, ఇందుకు తగ్గట్లుగా ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్లు వంటి నైపుణ్యత కలిగిన ఎంతో మందికి ఉపాధి కూడా కలుగుతున్న విషయాన్ని ప్రస్తావించారు. కొత్త లైన్ల ఏర్పాటుతోపాటు తదనంతరం ఈ లైన్ల నిర్వహణ కోసం కూడా నైపుణ్య కార్మికుల అవసరం ఉంటుందన్నారు.జలమే జీవనం అన్న అంశాన్ని ప్రస్తావిస్తూ.. నీటి సంరక్షణ పైనా దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇవి కూడా చదవండిఎపజీణ।
అజూబితినీనియూనిఫాంను నిర్దేశిరచిన చోట విద్యార్థులు ధరించవలసిందే : కర్ణాటక హైకోర్టు సీజేమన పూర్వీకులు కూడా నదులు, జలవనరుల సమీపంలోనే నివాసాలు ఏర్పాటుచేసుకున్నారన్న విషయాన్ని గుర్తుచేస్తూ.. మన దేశం పొడగునా నదులు, చెరువులు ఎక్కువగా ఉన్నాయని, అయితే కొంతకాలంగా అవి నిరాదరణకు గురవుతున్నాయన్నారు. జీవనాడి అయిన నదుల సంరక్షణ కూడా అత్యంత కీలకమైన అంశమని ఉపరాష్ట్రపతి సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పంచాయతీరాజ్ మంత్రి గిరిరాజ్ సింగ్, జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, ఎన్ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, యునిసెఫ్ భారతదేశ ప్రతినిధి గిలియన్ మెల్సోప్, కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్ కుమార్, యునిసెఫ్ వాష్ భారతదేశ ప్రతినిధి నికోలస్ ఓస్బర్ట్, యునిసెఫ్ హైదరాబాద్ చీఫ్ మీతల్ రస్దియా, కర్ణాటక గ్రామీణాభివృద్ధిశాఖ ప్రధాన కార్యదర్శి ఎల్కె అతీక్ తో పాటు ఆయా శాఖల ముఖ్య అధికారులు, శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## సింగిల్ పేరెంట్ కూడా దత్తత తీసుకోవచ్చు

### అలహాబాద్ హైకోర్టు తీర్పు

లక్నో,ఫిబ్రవరి23: పిల్లలను దత్తత తీసుకోవడానికి వివాహ ధృవీకరణ పత్రం అవసరం లేదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్ 1956 ప్రకారం సింగిల్ పేరెంట్ కూడా బిడ్డను దత్తత తీసుకోవచ్చని తెలిపింది. పిల్లల దత్తతకు సంబంధించిన ఒక కేసు విచారణపై ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు వెల్లడించింది. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి చెందిన ట్రాన్స్‌జెండర్ రీనా కిన్నార్, 2000 డిసెంబర్ 16న ఒక యువకుడ్ని పెండ్లి చేసుకుంది. ఈ జంట ఒక బిడ్డను దత్తత తీసుకోవాలని నిర్ణయించింది. బిడ్డ దత్తత కోసం సంబంధిత అధికారులను వారు ఆశ్రయించారు. అయితే పిల్లల దత్తత కోసం వివాహ ధృవీకరణ పత్రం అవసరమని చెప్పారు. దీంతో రీనా జంట తమ వివాహం నమోదు కోసం వారణాసి జిల్లా సబ్ రిజిస్ట్రర్‌కు ఆన్‌లైన్ ద్వారా 2021 డిసెంబర్‌లో దరఖాస్తు చేశారు. అయితే అది పెండింగ్‌లో ఉండటంతో అలహాబాద్ హైకోర్టును వారు ఆశ్రయించారు. ఈ నెల 9న జస్టిస్ వివేక్ వర్మ, జస్టిస్ డాక్టర్ కౌశల్ జయేంద్ర ఠాకర్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. పిల్లలను దత్తత తీసుకోవడానికి వివాహ ధృవీకరణ పత్రం అవసరం లేదని ఆ బెంచ్ తెలిపింది. హిందూ అడాప్షన్ అండ్ మెయింటెనెన్స్ యాక్ట్ 1956 ప్రకారం సింగిల్ పేరెంట్ కూడా బిడ్డను దత్తత తీసుకోవచ్చని స్పష్టం చేసింది.

## కాళేశ్వరానికి గుండెకాయ మల్లన్న సాగర్

### టీఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల

హైదరాబాద్,ఫిబ్రవరి23: తెలంగాణ నీటిపారుదల రంగంలో మరో కీలక ఘట్టం ఆవిష్కృతం అయిందని టీఆర్ఎస్ ఎన్నారై కో ఆర్డినేటర్ మహేష్ బిగాల అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు గుండెకాయ లాంటి కొమురవెల్లి మల్లన్న సాగర్ జలాశయాన్ని సీఎం కేసీఆర్ ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన భారీ రిజర్వాయర్ మల్లన్న సాగర్‌లోకి అధికారికంగా నీటిని సీఎం కేసీఆర్ విడుదల చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుతో పది జిల్లాలకు తాగు, సాగు నీరు అందనుందన్నారు. సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి, జనగామ, మేడ్చల్, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని దాదాపు 12 లక్షల ఎకరాలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. సీఎం కేసీఆర్ జల సంకల్పంతో తెలంగాణ సస్యశ్యామలం అవుతుందన్నారు.


## మన బస్తీ-మన బడి మారనున్న రూపురేఖలు

హైదరాబాద్,ఫిబ్రవరి23: 'మన బస్తీ-మన బడి' కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారనున్నాయి. నాణ్యమైన విద్యనందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమంతో పాఠశాలలకు మహర్దశ రానుంది. పాఠశాలల్లో తాగునీటి వసతి, టాయిలెట్ల సౌకర్యం, విద్యుత్ సరఫరాతో పాటు విద్యార్థులకు కూర్చోడానికి బెంచీలు, టేబుల్స్? వంటి సౌకర్యాలు కల్పించనున్నారు. తరగతి గదులను సుందరంగా తీర్చిదిద్ది.. భవనాలకు రంగులు వేసి ముస్తాబుచేయనున్నారు.. ఆడుకోవడానికి క్రీడా పరికరాలు అందజేసి.. విరివిగా మొక్కలు పెంచి.. పాఠశాలల్లో ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించనున్నారు. ఇందుకుగానూ ఖైరతాబాద్ మండల విద్యాశాఖ అధికారులు తొలి విడత 16 పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు రూ.1.26 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జూబ్లీహిల్స్? నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు డిప్యూటీ డీఈఓ చిరంజీవి, డిప్యూటీ ఐఓఎస్ రామలింగయ్య ఆధ్వర్యంలో రూ. 1.26 కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనలను విద్యాశాఖ అధికారులు ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు అందజేశారు. ఈ బృహత్తర కార్యక్రమంతో నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాలలను అందుకు తగ్గట్టుగా తీర్చిదిద్దనున్నామని ఎమ్మెల్యే గోపినాథ్ అన్నారు. 'మన బస్తీ-మన బడి' కార్యక్రమానికి ఎమ్మెల్యే ఫండ్స్? నుంచి రూ.2 కోట్లు ఇస్తున్నామన్నారు.

## మతసామరస్యానికి అధిక ప్రాధాన్యం

### ఇంచార్జ్ డీజీపీ అంజనీ కుమార్

హైదరాబాద్,ఫిబ్రవరి23: రాష్ట్రంలో మతసామరస్యాన్ని దెబ్బతీసే వారిపట్ల కఠినంగా వ్యవహరించాలని నేడు డీజీపీ కార్యాలయంలో జరిగిన సీనియర్ పోలీస్ అధికారుల సమావేశంలో ఇంచార్జ్ డీజీపీ అంజనీ కుమార్ అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో గతరాత్రి జరిగిన



సంఘటన నేపథ్యంలో ఇంచార్జ్ డీజీపీ అంజనీ కుమార్ నేడు నగరంలోని ముగ్గురు పోలీస్ కమీషనర్లు, సి.వీ.ఆనంద్, మహేష్ భగవత్, స్టీఫెన్ రవీంద్ర, ఇంటలిజెన్స్, శాంతి భద్రతల విభాగం అడిషనల్ డీజీలు అనీల్ కుమార్, జితేందర్, నార్త్ జోన్ ఏడీజీ నాగి రెడ్డి లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. చట్టాన్నితమ చేతుల్లోకి తీసుకోవాలని ప్రయత్నించే ఏ వ్యక్తినిగానీ, గ్రూపులను గానీ సహించేది లేదని ఆ సమావేశంలో నిర్ణయించారు. గతరాత్రి సంఘటనకు సంబంధించి రాచకొండ కమీషనర్ ఇప్పటికే 5 కేసులు నమోదు చేసి, పలువురు దుండగులను అదుపులోకి తీసుకున్నారు. చట్టాలను అతిక్రమించే ఎంతవారినైనా వదిలే ప్రసక్తే లేదని, వారిపై హిస్టరీ షీట్ లను, కమ్యూనల్ షీట్ లను తెరవాలని ఈ సమావేశంలో నిర్ణయించారు.. అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రతిష్టను భంగం కలిగించి మత విద్వేషాలను రేకెత్తించే శక్తులను ఎట్టిపరిస్థితుల్లో అనుమతించమని హెచ్చరించారు.



# అందుకే జాతీయ రాజకీయాలపై
# దృష్టి పెట్టా

**మొదటిపేజీ తరువాయి..**

ఉన్నారు. మంత్రులు,ప్రజాప్రతినిధులు వెంటరాగా పూజలు నిర్వహించారు. అనంతరం మల్లన్న సాగర్‌కు చేరుకున్నారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా మల్లన్నసాగర్‌కు చేరుకున్నారు. మల్లన్న సాగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో సీఎం కేసీఆర్‌తో పాటు మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మల్లన్నసాగర్ అతిపెద్ద రిజర్వాయర్. ఈ రిజర్వాయర్‌లో 50 టీఎంసీల నీటిని నిల్వచేసే సామర్థ్యం ఉంటుంది. ఈ రిజర్వాయర్ ద్వారా హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు తాగునీటిని సరఫరా చేయనున్నారు. అదేవిధంగా పారిశ్రామిక అవసరాలకోసం కొంత నీటిని వినియోగించనున్నారు. వీటితోపాటు ఆయకట్టుకు సాగునీటిని అందిస్తారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్న సాగర్ జలాశయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. దేశం దారితప్పుతోందని, దుర్మార్గమైన వ్యవస్థ కొనసాగుతోందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. కర్ణాటకలో దిక్కుమాలిన మతకల్లోలం లేపారని అన్నారు. కేంద్రంలో కూడా మంచి ప్రభుత్వం ఉండాలని, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రభుత్వాలు వద్దని వ్యాఖ్యానించారు. జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే దిశగా ముందుకు సాగుతున్నానని సిఎం కేసీఆర్ తేల్చిచెప్పారు. తప్పకుండా ఆరునూరైనా సరే వందకు వంద శాతం ఈ దేశాన్ని రుజుమార్గంలో పెట్టేందుకు దేవుడి నాకుచ్చిన శర్వశక్తులు, సకల మేథోసంపత్తిని ఉపయోగించి, చివరి రర్తం బొట్టు ధారపోసి అయినా సరే ఈ దేశాన్ని చక్కదిద్దుతానని కేసీఆర్ స్పష్టం చేశారు. మల్లన్న సాగర్ రిజర్వాయర్ ప్రారంభోత్సవం అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. దేశం కూడా దారి తప్పిపోతోంది. చాలా దుర్మార్గమైన వ్యవస్థ నడుస్తోంది. దేశంలో ఉన్నం కాబట్టి వంద శాతం మనం ముందుకు పోవాలి. అసహ్యం పుట్టే పనులు జరుగుతున్నాయి. మతకల్లోలాల పేరిట విధ్వంసం సృష్టిస్తున్నారు. పిల్లలకు కర్ణాటక వెళ్లి చదువుకోవాలంటే భయపడుతున్నారు. ఈ దుర్మార్గాన్ని అంతం చేయాలి. బెంగళూరు సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా మారింది. మన హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. హైదరాబాద్ నుంచి లక్షా 50 వేల కోట్ల సాఫ్ట్‌వేర్ ఎగుమతులు జరుగుతున్నాయి. అంతర్జాతీయ విమానాలు శంషాబాద్‌లో దిగుతున్నాయి. ప్రతి రోజూ 580 వరకు విమానాలు ల్యాండ్ అవుతున్నాయి. తెలంగాణలో ఎక్కడా పోయినా ఎకర భూమి 20 లక్షలకు పైగానే ఉంది. మన రైతులు ధనికులయ్యే పరిస్థితి ఉంది. అద్భుతమైన పరిశ్రమలు వస్తున్నాయి. ఐటీ రంగంతో పాటు ఇతర రంగాల్లో ఉద్యోగ కల్పన జరుగుతోంది. భారతదేశంలో అతి తక్కువ నిరుద్యోగిత ఉన్న రాష్ట్రం తెలంగాణ అని సీఎం కేసీఆర్ అన్నారు. రాష్ట్రాలు బాగు పడాలంటే కేంద్రంలో కూడా ధర్మంతో పని చేసే ప్రభుత్వం ఉండాలి. కులాలు, మతాల పేరు మీద చిచ్చు పెట్టొద్దు. ప్రశాంత వాతావరణంలోనే పరిశ్రమలు వస్తాయి. మతకల్లోలాల ఉంటే పరిశ్రమలు రావు. మతకల్లోలాలు చాలా దుర్మార్గం.. ఇవి దేశానికి ప్రమాదం, మంచిదికాదు. దాన్ని సంహించకూడదు. ఆ క్యాన్సర్‌ను విస్తరించకుండా చర్యలు చేపట్టాలి. ఈ దేశం నుంచి ఎక్కడికక్కడనే తరిమికొట్టాలి. ప్రజల కోసం పని చేయాలి. ప్రజలకు చేటు చేసే వారిని నిలదీసి ఎదుర్కోవాలి. క్షమించి ఊరుకోవద్దు. మనందరం పురోగమించాలి. అంఉదకే జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే దిశగా ముందుకు సాగుతున్నానని కెసిఆర్ అన్నారు. తప్పకుండా ఆరునూరైనా సరే వందకు వంద శాతం ఈ దేశాన్ని రుజుమార్గంలో పెట్టేందుకు దేవుడి నాకుచ్చిన శర్వశక్తులు, సకల మేథోసంపత్తి ని ఉపయోగించి, చివరి రర్తం బొట్టు ధారపోసి అయినా సరే ఈ దేశాన్ని చక్కదిద్దుతాను ముందుకు పోతాను అని కేసీఆర్ స్పష్టం చేశారు. దేశంమొత్తం కరువున్నా..ఇక తెలంగాణలో మాత్రం కరువుఛాయలే రావని సిఎం కెసిఆర్ అన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో నిర్మించిన ప్రాజెక్టులతో ఈ ప్రాంతం నిరంతరాయంగా జలాలను అందిస్తుందని అన్నారు. ప్రాజెక్టులతో పాటు,చెరువులను,కుంటను నింపుకోవడంతో ఇక వ్యవసాయానికి కూడా ఢోకా ఉండబోదన్నారు. ఇంతపెద్ద ప్రాజెక్టులో కొందరికి నష్టపరిహారంలో ఇంకా అసంతృప్తులు ఉన్నాయని అన్నారు. ఎందరో త్యాగంచేసి భూములు అందించారు. కొన్ని గ్రామాలను కోల్పోయాం. అలాంటి వారికి ఇంతపెద్ద ప్రాజెక్టు సందర్భంగా వారు దుఃఖించడం సరికాదు. మరో వంద కోట్లు అయినా ఫర్వాలేదు. అలాంటి వారికి ప్యాకేజీ ఇవ్వాలన్నారు. ఇంతపెద్ద ప్రాజెక్టులో అదో చిన్న మొత్తమేనని అన్నారు. వారు సంతోషంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇది ఒక మల్లన్న సాగర్ కాదు.. తెలంగాణ జల హృదయం సాగరం.. తెలంగాణ మొత్తాన్ని జలాలతో అభిషేకించే సాగరం అని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టును జాతికి అంకితం చేసిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. మల్లన్న సాగర్ ప్రాజెక్టును ప్రారంభించుకోవడం చాలా ఆనందం, సంతోషంగా ఉందన్నారు. మనం కలలు కన్న తెలంగాణ రాష్ట్రంతో పాటు సస్యశ్యామల తెలంగాణను చూస్తున్నాం. నూతన తెలంగాణ రాష్ట్రంలో నిర్మించబడ్డ అతి భారీ జలాశయం మల్లన్న సాగర్‌ను ప్రారంభించుకోవడం హర్షించుకోదగ్గ ఘట్టంగా అభివర్ణించారు. ఈ మహాయజ్ఞంలో ప్రతి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు 58 వేల మంది కార్మికులు పని చేస్తున్నారు. ఆ సమయంలో దుర్మార్గులు కోర్టుల్లో కేసులు వేశారు. అప్పుడు నేను ఢిల్లీలో ఉన్నాను. అక్కడ్నుంచే మన రాష్ట్ర చీఫ్ జస్టిస్‌కు ఫోన్ చేసి.. ఇది తెలంగాణ జీవనాడి.. ఉన్నతంగా ఆలోచించి ఈ ప్రాజెక్టును కాపాడాలని కోరాను. ఆ తర్వాత ఈ ప్రాంతంలో ఇక బోర్లలో నీరు ఉండదనే సమస్యరాదన్నారు. చిన్నిచిన్నపొరపాట్లు జరిగినా ప్రాజెక్టును అనుకున్న లక్ష్యంతో ముందుకు సాగామన్నారు. ఇటు మల్లన్న సాగర్ వద్ద దుబాయ్ బురుజును మించేలా ఇక్కడ కలర్ ఫౌంటేన్ ఏర్పాటు చేయాలన్నారు. ఇక్కడ మల్లన్నసాగర్, పక్కనే కొమురవెల్లి మల్లన్న, మరోవైపు యాదాద్రి నిర్మాణంతో ఈ ప్రాంతం అద్భుతంగా ఉండబోతోందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అతిపెద్ద రిజర్వాయ్ అయిన మల్లన్న సాగర్ లోకి నీటిని విడుదల చేశారు సీఎం కేసీఆర్. ప్రత్యేక పూజల అనంతరం స్విచ్ఛాన్ చేసి నీటిని రిలీజ్ చేశారు. రిజర్వాయర్ ను జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీశ్, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,



బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు ఉన్నారు.
రాష్ట్రంలోని ఎస్సారెస్పీ తర్వాత అతిపెద్ద రిజర్వాయర్ మల్లన్న సాగర్. సిద్దిపేట జిల్లా తొగుట,కొండపాక మండలం సరిహద్దులో దీనిని నిర్మించారు. 8 గ్రామాలతో పాటు మొత్తం 14 శివారు గ్రామాలు పాక్షికంగా ముంపునకు గురయ్యాయి. దీని సామర్థ్యం 50 టీఎంసీలు. సిద్దిపేట జిల్లాలోని రంగనాయక సాగర్ నుంచి సొరంగం ద్వారా తుక్కాపూర్ పంప్ హౌస్ కు చేరిన గోదావరి జలాలను మల్లన్న సాగర్ లోకి ఎత్తిపోస్తారు. ఈ రిజర్వాయర్ తో మొత్తంగా ఉమ్మడి మెదక్ తో పాటు ఉమ్మడి నల్గొండ, నిజామాబాద్ జిల్లాల్లోని దాదాపు 11.29 లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. ఈ రిజర్వాయర్ కు 5 తూములు(స్లూయిజ్ లు) ఉన్నాయి. వీటి ద్వారా కొండపోచమ్మ, గంధమల్ల రిజర్వాయర్ కు, సింగూర్ ప్రాజెక్టుకు, తపాస్ పల్లి రిజర్వాయర్ కు,మిషన్ భగీరథకు నీటిని తరలిస్తారు. అంతేగాకుండా హైదరాబాద్ తాగునీటి కోసం 20 టీఎంసీలు, పారిశ్రామిక అవసరాల కోసం16 టీఎంసీలు వాడుతారు.
ప్రాజెక్టుపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దాదాపు 600 పైచిలుకు కేసులు వేశారు. ఇంజినీర్లు పదవీ విరమణ పొందినా కూడా ఈ ప్రాజెక్టు కోసం పని చేశారు. ఇంజినీర్లు అందరికి సెల్యూట్. ఎండనక, వాననక, రాత్రింబవళ్లు కష్టపడి పని చేశారు. భయంకరమైన కరువు నేలలో ప్రజలకు న్యాయం చేసేందుకు పోరాడాం. కొందరు దుర్మార్గమైన పద్ధతుల్లో ప్రగతి నిరోధక శక్తులుగా మారారని మండిపడ్డారు. గోదావరి నీళ్లు తెచ్చి కొమురవెల్లి మల్లన్న పాదాలను కడుగుతామని చెప్పాం. గోదావరి జలాలతో అభిషేకం చేయబోతున్నాం. ఎంతో మనసు పెట్టి ముందుకు పోయాం. హరీశ్‌రావు సేవలు కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో ఉన్నాయి. అవినీతిరహితంగా పని చేశాం. ఇది ఒక మల్లన్న సాగర్ కాదు.. తెలంగాణ జన హృదయం సాగరం అన్నారు. తెలంగాణ మొత్తాన్ని జలాలతో అభిషేకించే సాగరం. సింగూరు ప్రాజెక్టును తలదన్నేలా ఈ ప్రాజెక్టును నిర్మించారు. సిద్దిపేటకే కాకుండా హైదరాబాద్ నగరానికి శాశ్వతంగా దాహార్తిని తీర్చే ప్రాజెక్టు ఇది. 20 లక్షల ఎకరాలను తన కడుపులో పెట్టుకుని కాపాడుకునే ప్రాజెక్టు మల్లన్న సాగర్ ప్రాజెక్టు అని కేసీఆర్ పేర్కొన్నారు. ఈ

## బీజేపీని అణచివేసే కుట్రలో కేసీఆర్

**కుటుంబ పాలనపై పోరాడుతూనే ఉంటాం**
**ఉద్యమ ద్రోహులను పక్కనపెట్టుకుని పాలన**
**కేసీఆర్‌పై మండిపడ్డ బీజేపీ అధ్యక్షుడు బండి**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి23: కేసీఆర్ కుటుంబ పాలన, అవినీతికి వ్యతిరేకంగా చాలా రోజుల నుంచి బీజేపీ పోరాడుతోందని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ బీజేపీని అణిచివేసే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. తెలంగాణ ద్రోహులను కేసీఆర్ చేరదిస్తున్నారని మండిపడ్డారు. వాస్తవాలను అవాస్తవాలుగా.. అబద్దాలను నిజంగా చెప్తున్నారన్నారు. మీడియా సంస్థలను బెదిరించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. బీజేపీ భావ ప్రకటనా స్వేచ్చను గౌరవుస్తుందన్నారు. ప్రధాని పార్లమెంట్‌లో మాట్లాడిన అంశాలను వక్రీకరించి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం కేసీఆర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యకత్ం చేశారు. ప్రధాని వ్యాఖ్యలను వక్రీకరించిన చానెల్‌పై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు బండి సంజయ్ వెల్లడించారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అవినీతిపై బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని చెప్పారు. తమపై దాడులకు పాల్పడుతున్న అధికార పార్టీని సమర్థంగా ఎదుర్కొంటామని చెప్పారు. అబద్దాలను నిజాలుగా నమ్మించే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి.. బీజేపీ కార్యకర్తలపై దాడులను ప్రేరేపిస్తున్నాడని అన్నారు. ఉద్యమ ద్రోహులను పక్కన బెట్టుకున్న కేసీఆర్.. ఉద్యమకారులను పార్టీ నుంచి పంపే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఖరి కారణంగానే రాష్ట్రంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు, రైతులు, నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బండి సంజయ్ ఆరోపించారు. కేసీఆర్ చెప్పేవన్నీ అబద్దాలు అయినందునే వార్తా పత్రికలు, టీవీ ఛానెళ్లు వాటిని పట్టించుకోవడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని అన్ని పత్రికలను తన ఆధీనంలోకి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బండి సంజయ్ మండిపడ్డారు. తన పత్రికలో ప్రధాని మోడీ వ్యాఖ్యలను వక్రీకరించి ప్రచురించిన విషయంపై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రితో పాటు లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. టీఆర్ఎస్ శ్రేణులు బీజేపీ నేతలపై దాడులు చేస్తున్నారని తెలంగాణ బీజేపీ ఇన్‌చార్జ్ తరుణ్‌చుగ్ అన్నారు. బీజేపీపై అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు గద్దె దించాలని భావిస్తున్నారన్నారు. బీజేపీ వ్యతిరేక కూటమి ఏర్పాటు చేసే సత్తా.. కేసీఆర్‌కు లేదని సంజయ్ రౌత్ అన్నారని తెలిపారు. ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ప్రజలు సరైన బుద్ధి చెబుతారని తరుణ్‌చుగ్ పేర్కొన్నారు.

## వందేండ్ల దూరదృష్టితో మల్లన్న సాగర్ నిర్మాణం

**ఎన్నో వేల గంటలు కెసిఆర్ తపించి సాకారం చేసారు**
**మల్లన్న సాగర్‌ను అడ్డుకునేందుకు వేయని కేసు లేదు**
**సాగర్ ప్రారంభంలో మంత్రి హరీష్ రావు**

సిద్దిపేట,ఫిబ్రవరి23: సమైక్య రాష్ట్రంలో ఏ కాలం చూసిన ఎండా కాలమే.. స్వరాష్ట్రంలో ఏ కాలం చూసిన వర్షాకాలమే చూసినట్టుందని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేందుకు, భవిష్యత్తు ప్రజల అవసరాలను తీర్చేందుకు కాళేశ్వరం ప్రాజెక్ట్, మల్లన్న సాగర్ జలాశయం నిర్మాణం చేపట్టినట్లు మంత్రి పేర్కొన్నారు. మల్లన్న సాగర్



ప్రాజెక్టును ప్రారంభించిన అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో హరీశ్‌రావు ప్రసంగించారు. మల్లన్న సాగర్ తక్కువ కాలంలోనే పూర్తి చేసుకున్నం అంటే దాని వెనుకాల సీఎం కేసీఆర్ కృషి ఎంతో ఉందన్నారు. కొన్ని వేల గంటలు సిఎం కెసిఆర్ దీనికోసం÷- ఆలోచన చేసిండన్నారు. ఉంది. ఇవాళ ఒక శుభదినం. ముఖ్యంగా ఈ ప్రాజెక్టు మన తెలంగాణకే తలమానికం. బుధవారం మల్లన్న దేవుడు పుట్టిన రోజు. ఇవాళ సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది. ఈ ప్రాజెక్టు కానే కాదు.. నీళ్లు రానే రావని ప్రతిపక్షాలు కుట్రలు చేశారు. ఈ ప్రాజెక్టును ఆపాలని సుప్రీం, హైకోర్టుతో పాటు గ్రీన్ ట్రిబ్యునల్‌లో 350 కేసులు వేశారు. సుప్రీంకోర్టు నాలుగేండ్ల క్రితం అన్ని కేసులను కొట్టేస్తూ ఈ రోజున కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చిందని అన్నారు. మల్లన్న సాగర్ జలాశయం ద్వారా సగం తెలంగాణకు నీళ్లు వస్తాయి. కరువు ఇక ఉండనే ఉండదు. ఈ ప్రాంతం ఒక్కప్పుడు కరువు కాటకాలకు నిలయం. అంబలి కేంద్రాలకు నిలయంగా ఉన్న ఈ ప్రాంతానికి గోదావరి జలాలను తీసుకొచ్చి సస్యశ్యామలం చేశారు కేసీఆర్. ప్రజల అవసరాలు తెలిసిన నాయకుడిగా.. వందేండ్ల భవిష్యత్ ఆలోచించి ఈ ప్రాంతంలో మల్లన్న సాగర్‌ను కేసీఆర్ నిర్మించారు. భారత దేశంలోనే నదిలేని చోట కట్టిన అతిపెద్ద జలాశయం మల్లన్న సాగర్. నదికి కొత్త నడక నేర్పారు. గతంలో ఈ ప్రాంతం వానాకాలం కూడా ఎండకాలం లాగే ఉండేది. ఇప్పుడు ఏ కాలమైనా వానాకాలం లాగే ఉంది. మండుటెండల్లో కూడా చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి. చెక్ డ్యామ్‌లు నీటితో కళకళలాడుతున్నాయి. సుజల దృశ్యం చూస్తుంటే?. జన్మ ధన్యం అయినట్లు అనిపిస్తుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన ఊసకోయిల ప్రకాష్



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 24 (ప్రజామంటలు):** మండలంలోని ముల్కనూరులో ఎస్బిఐ ఎదురుగా రామలింగేశ్వర మెడికల్ జనరల్ స్టోర్‌ను భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ, వ్యాపార దృక్పథంతో కాకుండా పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రవి, మీస మహేష్, శంకరయ్య, గజ్జి వీరయ్య, వెంకన్న, పసునూరి సదానందం, చిగుళ్ల రవితేజ, వేముల రాజారామ్, ఏకాంబరాచారి, తిరుపతిరావు, వనపర్తి దేవేందర్, వనపర్తి రవీందర్, కాగితాల రాజు, మాడుగుల మంకయ్య, గుడికందుల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు పుస్తకాల ఆవిష్కరణ పోస్టర్ ఆవిష్కరణ

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జనగామ రచయితల సంఘం అధ్వర్యంలో ఈనెల 27న మూడు పుస్తకాలు ఆవిష్కరణ సంబంధించిన పోస్టరును బుధవారం జిల్లా కేంద్రంలో ఆవిష్కరించారు. కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి అధ్యక్షతన ఆదివారం విజయ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10.30 గంటలకు ప్రారంభమౌతాయి కోడం కుమారస్వామి రచించిన పూల పరిమళం, అరసవిల్లి కృష్ణ రాసిన "ఈవేళప్పుడు" కేక్యూబ్ వర్మ రచించిన "భూమిరంగు మనుషులు" సాహిత్య పుస్తకాలు ఆవిష్కరిస్తారు. ఈ పుస్తకాలను జి.కళావతి, మెట్టు రవీందర్, వడ్డెబోయిన శ్రీనివాస్ సమీక్షిస్తారని, ఆత్మీయ అతిథులు గా సాహితీ వేత్తలు డాక్టర్ కాసుల లింగారెడ్డి, డాక్టర్ రాజమౌళి, బాసిత్, రెడ్డి రత్నాకర్ రెడ్డి, ఎర్రోజు



శ్రీనివాస్, సాంబరాజు యాదగిరి, డాక్టర్ లింగంపల్లి రామచంద్ర, పొట్లబత్తిని భాస్కర్, అయిలా సోమనర్సింహచారి, జి.కృష్ణ, సాదిక్ అలీ, నక్క సురేష్ పాల్గొంటారు. జరసంతో విప్లవ రచయితల సంఘం,తెలంగాణ సాహితీ, కవి హృదయం సాహితీ వేదిక, జి.వై.గిరి ఫౌండేషన్,సాధిక్ ఫౌండేషన్,అభినందన సామాజిక సేవా సంస్థ, కవులు, కళాకారుల ఐక్య వేదిక,జనగామ సంయుక్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సాహిత్య అభిమానులు పాల్గొని ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో కవులు సాంబరాజు, సోమేశ్వరాచారి, గడ్డం మనోజ్ కుమార్, జి.కృష్ణ, పొట్లబత్తిని భాస్కర్, నక్క సురేష్,పొత్కనూరి ఉపేందర్, అజారొద్దిన్ పాల్గొన్నారు.

## గట్టు మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**- ఎమ్మెల్యే డా. రాజయ్య**

**వేలేరు ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మల్లికుదుర్ల గ్రామంలోని శ్రీ గట్టు మల్లికార్జున స్వామి బ్రహెూత్సవ (జాతర) ఆహ్వానము-2022 పోస్టర్ ను ఎమ్మెల్యే డా. తాటికొండ



రాజయ్య బుధవారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వేలేరు ఎంపీపీ కేసిరెడ్డి సమ్మిరెడ్డి, మల్లికుదుర్ల సర్పంచ్ రాజిరెడ్డి, దేవస్థానం చైర్మన్ పేరబోయిన రవి, ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షులు మునిగాల రాజు, ఆలయ ఇఓ నాగేశ్వరరావు, తెలంగాణ ఉద్యమకారుల కన్వీనర్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు నర్సింగరావు, అమర్ సింగ్, సంపత్, సాయిమల్లు, వినయ్ కుమార్, దిశ కమిటీ సభ్యులు మాలోతు రమేష్ నాయక్, అర్చకులు మరియు ఒగ్గు పూజరులు తదితరులు పాల్గొన్నారు.

## పీచర సమ్మక్క సారక్క జాతర హుండీ లెక్కింపు


**వేలేర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** వేలేరు మండలం పీచర గ్రామంలో మంగళవారం మినీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపు ఆదాయం 1 లక్షా, 35 వేల,146 టెండర్ కి వచ్చిన ఆదాయం రూ.6 లక్షల 73 వేలు. జాతర



ఖర్చు 9 లక్షల, 57 వేల, 137 లు వచ్చాయని జాతర కమిటీ చైర్మన్ ఎర్ర గొల్ల ఎల్లయ్య తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ జడ్పీటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కమిటీ,డైరెక్టర్లు, గ్రామ పెద్దలు అన్నికుల సంఘాలు పాల్గొన్నారు.

## శ్రీ భవాని శంబులింగేశ్వర స్వామి జాతర పోస్టర్ ఆవిష్కరణ

**రుద్రంగి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మానాల గ్రామంలోని శ్రీ భవాని శంభులింగేశ్వర స్వామి జాతర గోడ ప్రతులను బుధవారం ఆలయ ఆవరణలో ఆలయ



చేర్మెన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి. రుద్రంగి మండల వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య ఆవిష్కరించారు. ఆలయ కమిటి చేర్మెన్ మర్రిపల్లి చంద్రం గౌడ్ మాట్లాడుతూ.... మార్చి 1వ తేదీన మహాశివరాత్రి, మార్చి 2న జాతర మరియు అన్నదానం, స్వామివారి కల్యాణ మహెూత్సవాలు ఉంటాయి ని తెలిపారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు జక్కు మహేష్, మాజీ వైస్ ఎంపీపీ బాధనవేని రాజారాం, జక్కు మోహన్, తూం జలపతి, జక్కు భూమేష్, లక్కకుల రమేష్,కోక్కుల వంశీ, లింగారెడ్డి, నాయిని శ్రీనివాస్, పాల్గొన్నారు. అనంతరం పోస్టర్ దాతలను మానాల మోహన్ రెడ్డి, కరోబర్ తిరుపతి, గుగులోత్ వినోద్ లను అభినందించారు.

# పద్మశాలి జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

**కొడీమ్యాల ఫిబ్రవరి 23( ప్రజా మంటలు):** కొడిమ్యాల మండల కేంద్రం పద్మశాలి సేవా సంఘము భవనంలో జిల్లా పద్మశాలి సంఘము, కొడిమ్యాల పద్మశాలి సంఘము ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ



చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతి మండలంలో పద్మశాలి చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తామని, పద్మశాలిల పటిష్టత కొరకు జిల్లా పద్మశాలి సంఘాన్ని బలోపేతం చేస్తామని తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కొడిమ్యాల పద్మశాలి సంఘము అధ్యక్షులు చెన్న దేవేందర్, జిల్లా పద్మశాలి సంఘము ఉపాధ్యక్షులు,కటుకం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేట్పెల్లి సుధాకర్, జిల్లా కోశాధికారి తుమ్మ రాజేశం, జిల్లా సహాయ కార్యదర్శి విరభత్తిని శ్రీనివాస్, జిల్లా ప్రచార కార్యదర్శి కురిక్యాల శంకరయ్య, కొడిమ్యాల మండల అధ్యక్షులు అంకం దశరథం మల్యాల మండల అధ్యక్షుడు ముల్క మల్లయ్య, మల్యాల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బోడ గోవర్ధన్, పాక్స్ డైరెక్టర్ తాటిపాముల జగదీశ్వర్, పద్మశాలి సంఘం డైరెక్టర్ తాటిపాముల శ్రీహరి, పద్మశాలి సంఘం నాయకులు తాటిపాముల ఆంజనేయులు, మేరుగు గంగారాం జిల్లా అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులను మరియు మల్యాల పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులను అందర్ని కొడిమ్యాల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించడం శాలువాతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో పాల్గొన్నవారు పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్, కార్యదర్శి కట్టేకొల రాజేంద్ర ప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు గౌరవ అధ్యక్షులు వడ్లకొండ హన్మండ్లు, ఉపాధ్యక్షుడు గుర్రం ధర్మయ్య, ఉప కార్యదర్శి చేన్న దేవయ్య,ట్రస్టు అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ఎల్లం పరమేశ్వర్ మండల అధ్యక్షులు అంకం దశరథం కార్యవర్గ సభ్యులు కోమాకుల రాజేశం, మార్గం ఆశాలు, సామల శేఖర్, కొండ లక్ష్మణ్ ,యువజన సంఘం మాజీ అధ్యక్షుడు మార్గం చిరంజీవి, యువజన సంఘం కార్యదర్శి వీరబత్తిని రాజు యువజన సంఘం ఉపాధ్యక్షుడు కొండ అనిల్, అయిట్ల రమేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కరోనా ఇంటింటి సర్వేతోనే రాష్ట్రానికి పేరొచ్చింది

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కరోనాలో వైద్య బృందంతో ఆశా వర్కర్ల సేవలు ఆమోఘమని, ఇంటింటి సర్వే తోనే దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి పేరొచ్చిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మంచినీటి




సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు అన్నారు. బుధవారం పాలకుర్తి మండలంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్మార్ట్ ఫోన్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తో కలిసి 520 ఆశా వర్కర్లకు స్మార్ట్ ఫోన్ల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్య, వైద్యం ప్రభుత్వానికి రెండు కళ్ళుగా వర్ణిస్తూ ఎన్ని కోట్లయినా నిధులు కేటాయిస్తామన్నారు. ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ఉచితంగా వైద్య సేవలు మరింత అందుబాటులోకి తేవాలని సీఎం కెసిఆర్ ఆకాంక్షగా తెలియజేసారు.కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ఇంటింటి సర్వే చేపట్టడం, మెడికల్ కిట్ అందజేయడం తోనే ప్రజల్లో ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచారని, తద్వారా దేశంలోనే తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరొచ్చిందని వైద్య బృందంతో అందించిన ఆశా వర్కర్ల సేవలు మరచిపోలేమన్నారు. జనగామ జిల్లాలో 520 మంది ఆశా వర్కర్లు కు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేస్తున్నందున గ్రామాలలో ప్రజల ఆరోగ్య స్థితిగతులను సమగ్రంగా నమోదు చేయాలన్నారు. గ్రామ స్థాయిలో మొదటగా కనిపించేది ఆరోగ్య సిబ్బంది ఆశా వర్కర్లే నని ప్రజలకు ఆశవర్కర్లకు సత్సంబంధాలు పెంపొందుతాయని గౌరవ మర్యాదలు పొందుతారన్నారు. సొంత కుటుంబ సభ్యులు కూడా పట్టించుకోలేని స్థితిలో, పరాయి వాళ్ళని చూడకుండా ఆత్మీయత తో పట్టించుకుని మేంఉన్నామని భరోసా ఇస్తూ తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి ప్రతి ఒక్క ప్రాణాన్ని కాపాడిన ఘనత ఆశా వర్కర్లదే నని, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టిలో ఉన్నారని, భవిష్యత్ లో తప్పనిసరిగా ఎదో ఒక మేలు పొందుతారన్నారు. 100 శాతం వాక్సినేషన్ ను పూర్తి చేసిన ఘనత కూడా ఆశా వర్కర్లకే దక్కిందన్నారు. ఫ్రంట్ వారియర్స్ గా కరోనా వారియర్స్ గా ఆశాల పని అద్భుతంగా నిలిచిందన్నారు. తెలంగాణ రాక ముందు ఆశాల పరిస్థితి అధ్వాన్నంగా ఉండేదని, దేశంలో లేని వేతనాలు తెలంగాణ రాష్ట్రం అందిస్తూ ఆశలకు అండగా ఉన్నామన్నారు. ఆశాలను మరింత గొప్పగా చూడాలని, ప్రజలకు చేరువగా పని చేయాలని స్మార్ట్ ఫోన్లు ఇస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య మాట్లా దుతూ ప్రభుత్వ వైద్యానికి ప్రజల్లో నమ్మకం పెరిగిందన దానికి జిల్లాలో కేవలం 3 నెలల్లోనే ఒక వెయ్యి కాన్పులు చేయడం జరిగిందన్నారు. కె.సి.ఆర్ కిట్ లతోనే నిరు పేదలు ప్రభుత్వ ఆసుపత్రిలకు రావడం కాన్పుల సంఖ్య నానాటికీ పెరిగిపోతున్నదన్నారు. ఈ కార్య క్రమంలో వైద్యాధికారి మహేందర్, డాక్టర్లు ఆశా వర్కర్లు, పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** పాలకుర్తి శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను సమన్వయంతో చేపట్టాలని రాష్ట్ర పంచాయతీ



రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశించారు. బుధవారం పాలకుర్తి లోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య తో కలిసి మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... అత్యంత మహిమాన్విత క్షేత్రంగా పాలకుర్తి కి పేరుందని, దేశంలో ఎక్కడా లేని విధంగా శంకరుడు, విష్ణువు వేర్వేరుగా స్వయంభువులుగా వెలసిన క్షేత్రం లేదని, ఇలాంటి క్షేత్రం వల్ల, ఈ ప్రాంతంలోని తొలి తెలుగు కవి పాల్కురికి సోమనాథ కవి వల్ల మంచి పేరు గుర్తింపు పొందిందని అందువలన భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నందున ఏర్పాట్లలో ఎటువంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా అధికారులు జాతర ఏర్పాట్లను సమన్వయం తో చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ ప్రాంతం ఎంతో చరిత్రాత్మకమని, ప్రతి ఏటా మహా శివరాత్రి సందర్భంగా జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని జాతర ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలన్నారు. టూరిజం క్రింద పాలకుర్తి దేవాలయానికి రూ. 15 కోట్లు మంజూరు చేశామని, దేవాలయ మంటపానికి గ్రానైట్ వేస్తున్నారన్నారు. గిరి ప్రదక్షిణ రోడ్లకు లైట్స్ పెట్టాలని, మసీదు దగ్గర రోడ్డుకు సీసీ వేయాలన్నారు. జనగామ, వరంగల్, తొర్రూరు, సూర్యాపేట ఇతర రహదారుల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టాలన్నారు. రోడ్లకు ఇరువైపులా మట్టి పోసి పటిష్ట పరచాలన్నారు. మిషన్ భగీరథ ద్వారా భక్తులకు 24 గంటలపాటు మంచినీరు అందివ్వాలని, జాతరకు వచ్చే భక్తులకు సకాలంలో వైద్యం అందించేందుకు ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, దూర ప్రాంతాల నుండి భక్తులు ఎడ్ల బండ్లపై జాతరకు తరలివస్తున్నందున పశు వులకు పశు వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అనుభవం ఉన్న అధికారుల సేవలను జాతరలో వినియోగించుకోవాలన్నారు. ఆలయ చైర్మన్ రామ చంద్రయ్య శర్మ అధ్వర్యంలో తాత్కాలిక కమిటీ వేస్తున్నామని, పెద్దలు నర్సింహ రెడ్డి ఉంటారని, ఈ కమిటీ జాతర వరకు పని చేస్తుందని, భక్తుల సదుపాయాల విషయంలో రాజీ పడొద్దన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా జాతర ఏర్పాట్లు నిర్వహణ ఉండాలన్నారు. బందోబస్తు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ లు శ్రమించాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాలనుండి భక్తులు జాతరకు తరలి రానున్నందున ఆర్టీసీ అధికారులు అన్ని డిపోల నుండి నడిపించాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లు అబ్దుల్ హామీద్, భాస్కర్ రావు, జడ్పి సి.ఈ.ఓ. విజయలక్ష్మి, ఆర్.డి.ఓ.కృష్ణవేణి, దేవాలయ ఈ.ఓ.రజని కుమారి, వర్ధన్నపేట ఏ.సి.పి. రమేష్, జడ్పి ఫ్లోర్ లీడర్ పూసుకూరి శ్రీనివాసరావు, ఎం.పిపి నల్లా నాగిరెడ్డి, సి.ఐ. చేరాలు, ఆర్.అండ్ బి ఈఈ హుస్సేన్, డి.పి.ఓ. రంగాచారి, మిషన్ భగీరథ ఈఈ రాజేంద్రకుమార్, సర్పంచ్ వీరమనేని యాకాంత రావు, ఎం.పి.టి.సి. ఎడవెల్లి పురుషోత్తం, తహసీల్దార్ భూక్య పాల్సింగ్, ఎంపిడిఓ అశోక్ కుమార్, విద్యుత్, ఫైర్, తదితర శాఖల అధికారులు, దేవాలయ సిబ్బంది, పూజారులు, తదితరులు పాల్గొన్నారు.

# యుజిసి ఇచ్చే ఫెలోషిప్ తక్షణమే విడుదల చేయాలి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** యుజిసి ఇచ్చే ఫెలోషిప్ తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా చౌరస్తాలోని



అంబేద్కర్ దగ్గర ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మబిక్షం మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి యుజిసి ఇచ్చే జాతీయ స్థాయి ఫెలోషిప్ తగ్గించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం యుజిసి నెట్ లో వివిధ సబ్జెక్టులోని ఫెలోషిప్ స్లాట్ లను తగ్గిస్తుందని అన్నారు. దీంతో ప్రతిభావంతు లైన విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. కష్టపడి జె.ఆర్.ఎఫ్. సాధించిన కూడా ప్రతినెల ఫెలోషిప్పు విడుదల చేయకపోవడం దారుణమన్నారు. ఎస్.సి.ఎస్.టి, మైనార్టీ సామాజిక విద్యార్థులకు ఆర్.జె.ఎన్.ఎఫ్. లో నెట్ నిబంధనను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానాన్ని సక్రమంగా అమలు చేయకపోగా, నూతన జాతీయ విద్యా విధానం ముసుగులో పేద బడుగు, బలహీన వర్గాలకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు సందీప్, తరుణ్, అశ్విన్ పాల్గొన్నారు.



## పల్స్ పోలియో నిర్వహణకై సమావేశం

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** తేది: 27.02.2022 రోజున నిర్వహించు పల్స్ పోలియో కార్యక్రమము నిమిత్తము టాస్క్ ఫోర్స్ టీం సమావేశము మున్సిపల్ కార్యాలయము యందు నిర్వహించడమైనది. ఇట్టి సమావేశం యందు పల్స్ పోలియో కార్యక్రమమును జగిత్యాల పట్టణము యందు విజయవంతము చేయాలని అలాగే ఆశ కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్లు, మున్సిపల్ సిబ్బందితో సెంటరు వారిగా టీములు ఏర్పాటు చేసి 5 సం.లోపు పిల్లలందరికి పోలియో చుక్కలు వేయాలని తెలుపడం జరిగినది. ఇట్టి టాస్క్ ఫోర్స్ సమావేశము యందు మున్సిపల్ కమిషనర్ స్వరూప రాణి, ఎలక్ట్రికల్ ఎ.డి.ఈ జవహర్ లాల్, ఐ.సి.డి.యస్ సి.డి.పి.ఓ వీరలక్ష్మి, సానిటరీ ఇన్స్పెక్టర్ సి.హెచ్. బలఎల్లం, మెడికల్ ఆఫీసర్లు డా. సతీష్ కుమార్, డా.మౌనిక మరియు ఐ.సి.డి.యస్ సూపర్ వైజర్ రాణి పాల్గొన్నారు.



ధర్మపురి పి.హెచ్.సి. నందు ఆశ కార్యకర్తలకు మరియు ఏఎన్ఎం లకు ప్రభుత్వ మాతా శిశు మరణాలు తగ్గించుటకు, ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాలు పెంచడం గురించి అవగాహన సదస్సు నిర్వహించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి



జగిత్యాల పట్టణం పురాణిపేటలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా జరిగిన శివపార్వతుల కళ్యాణ మహెూత్సవం

## ప్రెస్ అకాడమీ చైర్మన్ సతీమణి మృతి

**- సంతాపం తెలిపిన జగిత్యాల ప్రెస్ క్లబ్**

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ సతీమణి అల్లం పద్మమ్మ అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి తో పాటు పలువురు సభ్యులు పేర్కొన్నారు. ఆమె మృతికి సంతాపం తెలిపి ప్రెస్ అకాడమీ చైర్మన్ నారాయణ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రెస్ క్లబ్ ప్రతినిధులు సంజీవ రాజు, చంద్రశేఖర్, తిరునగరి శ్రీనివాస్, జైపాల్, మెన్నేని శ్రీనివాస్ రావు, వేణుమాధవ్, లావణ్య, కాంతారావు, ప్రమోద్ రావు, రవీందర్ రావు, గంగారెడ్డి,రోజా, జలంధర్, నవీన్ కుమార్, సంతోష్ కుమార్ తదితరులు పద్మ మృతికి సంతాపం తెలిపారు.

## దివ్యాంగుల ఉపకరణాల కొరకు ఆన్‌లైన్ దరఖాస్తు చేయాలి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** అర్హులైన దివ్యాంగులు ఉపకరణాల కోసం ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా అందజేయాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య కోరారు. బ్యాటరీ వీల్ చైర్స్ కొరకు మొత్తం ఎనిమిది మందికి అవకాశం ఉండగా మహిళలకు 3 ఎస్ టి 1 జనరల్ 4 ఉన్నాయని 12 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వారు 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం కలిగి కండరాల బలహీనత కీళ్ల బలహీనత వెన్నుపూస విరిగి ఉన్న వికలాంగులు వారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అలాగే 4 జి స్మార్ట్ ఫోన్స్ కొరకు మొత్తం 6 గుడికి అర్హత ఉండగా మహిళలు ముగ్గురికి, ఎస్టీ 1, జనరల్ 2, అర్హులుగా ఉన్నారని, ఇది పొందేందుకు పదహారు సంవత్సరముల నుండి %వ% 50 సంవత్సరముల లోపు వయసున్న వారు మాత్రమే 51 శాతం కంటే ఎక్కువ వైకల్యం కలిగి చెవుడు ఉన్న వికలాంగులు ఇంటర్మీడియట్ లేదా ఆపై చదువుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ల్యాప్టాప్ లు మొత్తం ఏడుగురికి మంజూరు అవగా మహిళలు నలుగురు ఎస్సీ 1 జనరల్ 2 కేటాయించడం జరిగిందని 18 సంవత్సరముల నుండి 50 సంవత్సరముల లోపు వారు 75 శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న అంధత్వం వికలాంగులు డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ చదువుతున్నవారు 40 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం కలిగి పీహెచ్డీ కోర్సులు చదువుతున్న వికలాంగులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డైసీ ప్లేయర్ మొత్తం రెండు మంజూరు అవగా మహిళల్లో ఒకరు జనరల్ ఒకరికి కేటాయించడం జరిగిందని 15 సంవత్సరాల పైబడిన వారు 75 శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం కలిగి ఉన్న అంధత్వ వికలాంగులు ఇంటర్మీడియట్ లేదా ఆపై చదువుకున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. అర్హులైన దివ్యాంగులు ఉపకరణాలు పొందేందుకు దరఖాస్తులను www.tsobmms.cgg.gov.in పోర్టల్ ద్వారా ఆన్లైన్లో ఈ నెల 28వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ వివరించారు.

## ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఉచిత వైద్య శిబిరం

**కథలాపూర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** తాండ్రియాల ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ సురేందర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో విద్యార్థులకు వైద్య బృందం దంత, కంటి, చర్మవ్యాధులు, న్యుమోనియా వంటి పరీక్షలు నిర్వహించారు. థైరాయిడ్ సమస్యతో ఉన్న విద్యార్థినిని గుర్తించి వైద్య పరీక్షల కొరకు పంపినట్లు, న్యుమోనియాతో బాధపడుతున్న ఇద్దరు విద్యార్థులను తల్లిదండ్రుల సమక్షంలో మందులు పంపిణీ చేసి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించినట్లు డాక్టర్ సురేందర్ తెలిపారు. విద్యార్థులతో పాటు పాఠశాల బృందానికి వైద్య పరీక్షలు



నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 23ను వంజరులకు చీకటిదినంగా పాటిద్దాం

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర వంజరి కుల సామజిక వెనుకబాటుతనానికి కారణమైన జి.ఓ నంబర్ 44, 23.02.1979 ద్వారా షెడ్యూలు



తెగలు సంచారజాతి నుండి వెనకబడిన తరగతుల బీసీ "డి" క్రమసంఖ్య 32 గా బదలాయింపు వల్ల రాజ్యాంగం ప్రసాదించిన షెడ్యూలు తెగలు సంచారజాతి హక్కులకు అభివృద్ధి ఫలాలకు 43 సంవత్సరాల సుదీర్ఘ కాలం పాటు మన వంజరులు ఆర్థికంగా,విద్య,ఉపాధి, సామాజిక పరంగా ఎదుగుదలకు నోచుకోకుండా వెనుకబాటుతనం అనుభవిస్తున్నారు. కావున ప్రభుత్వాలకు తెలిసేలా మళ్ళీ జీవో నంబర్ 245, 30.06.1977 లో కలిపి పునరుద్ధరణ జరుపాలని తెలంగాణా రాష్ట్ర వంజరిసంఘం సూచించిన మార్గదర్శకాల ప్రకారం జగిత్యాల వంజరి కుల సభ్యులు తేదీ 23.02.2022 న నల్లబ్యాడ్జీలు రిబ్బన్లను ధరించి జిల్లా, మండల కేంద్రాల్లో నిరసన ప్రదర్శనలు నిర్వహించి జిల్లా కలెక్టర్కు రావుజీ వంజరి సంఘము పక్షాన మెమోరాండం సమర్పించారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్

**కొడిమ్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండలం లోని హిమ్మత్ రావు పేట్ గ్రామంలో ప్రధాన రహదారి కుడి మరియు ఏడమా రోడ్డు వెంబడి సీసీ రోడ్డు పనులను హిమ్మత్ రావు పేట్ సర్పంచ్ పునుగోటి కృష్ణారావు ప్రారంభించారు.



హిమ్మత్ రావు పేట్ గ్రామంలో ప్రతి వార్డు లో సీసీ రోడ్డు లను ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మరియు చొప్పదండి ఏమ్మెల్యే సుంకే రవిశంకర్ సహకారంతో నిర్మించుకోవడం జరిగిందని ఈ సందర్భంగా వారికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పాక్స్ తిర్మలాపూర్ చైర్మన్ పోలు రాజేందర్ నాయకులు ఎండీ అక్బర్, బండి రాజేందర్, సాగర్ రావు, ఐలయ్య, బోలుమల్ల గంగరాజాం, ఎస్ వేణు, భాస్కర్, కే. మనోహర్ పంచాయతీ కార్యదర్శి పావని తదితరులు పాల్గొన్నారు.

## రేఖారాణి విద్యా సేవలు భేష్

### -ఎంపిటిసి వైద్యుల శిరీష

**హుజూరాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** పెద్ద పాపయ్య పల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లగొండ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఉపాధ్యాయినీ సేవలు 10 సంవత్సరాలనుండి ఎంతో మంది చిన్నారులకు విద్యబుద్దులు నేర్పించి ఉన్నత శిఖరాలకు చేర్చి బదిలీ పై వెళ్లిన కటికనేని రేఖారాణిని



ఎంపీటీసీ వైద్యుల శిరీష ఘనంగా సన్మానించారు. ఇట్టి సన్మాన కార్యక్రమం లో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సానే అనురాధ, బాల్లన్నగారి వెంకటేశ్వర్ రావు, లక్ష్మణమూర్తి, సిఆర్‌పి లు రంగు దామోదర చారీ, రవి బాబు, రాజి రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం జాతరకు వెళ్ళిన కాంగ్రెస్ నేత గంట రాజు సాగర్

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు సికింద్రాబాద్ నియోజకవర్గం అడ్డగుట్ట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గంట రాజు సాగర్ వెళ్లారు. ఈసందర్భంగా రాజు సాగర్ మేడారం లోని సమ్మక్క-సారలమ్మ లను దర్శించుకొని, మొక్కులు చెల్లించుకున్నారు. హైదరాబాద్ మహనగరంతో పాటు రాష్ట్రంలోని ప్రజలందరిని చల్లగా చూడాలని, కరోనా లాంటి రోగాల ప్రభావాన్ని తగ్గించాలని ఆయన ఈసందర్భంగా అమ్మవారిని కోరినట్లు చెప్పారు. వచ్చే జాతరకు ప్రభుత్వం భక్తుల సౌకర్యార్థం మరిన్ని ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు.



## కన్నుల పండువగా శివ స్వాముల శోభాయాత్ర

**రుద్రంగి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** రుద్రంగి మండలం మానాల గ్రామంలో శ్రీ భవాని శంబులింగేశ్వర స్వామివారి శోభాయాత్ర బుధవారం ఉదయం అత్యంత



వైభవంగా జరిగింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి శోభాయాత్ర జరిపారు. మేళతాళాలతో, మహిళా మంగళహారతులతో, శివ స్వాముల నృత్యాలు చేస్తూ శోభాయాత్రను ముందుకు సాగించారు. స్వామివారు ఊరేగుతూ కనిపించారు. వీధులలో సంకీర్తనలతో మాలధారణ భక్తులు ప్రమిదలతో ముందుకు సాగారు. స్వామివారిని దర్శించుకొని భక్తులు తరించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లౌకిక శక్తుల ఐక్యం కోసం సిపిఎం

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** దేశంలో ఐదు రాష్ట్రాలలో జరుగుతున్న ఎన్నికల సందర్భంగా బిజెపి అగ్ర నాయకత్వం ఓట్లు వేయని వారి ఇండ్లపై జెసిబి, బుల్డోజర్లతో దాడులు చేస్తామంటూ బెదిరిస్తూ, భారత దేశ ప్రజల మధ్య మత సామరస్యాన్ని భంగం కలిగిస్తూ




మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారం దక్కించుకోవాలని చూస్తుందని, దేశంలో బిజెపి ఆటలు సాగనివ్వబోమని లౌకిక శక్తులను ఐక్యం చూస్తూ బిజెపిపై పోరాడుతామని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హెచ్చరించారు. ఇప్పుడు జరుగుతున్న ఉత్తరప్రదేశ్, పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్ రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా బిజెపి అగ్ర నాయకత్వం ఓడి పోతామనే భయంతో పిచ్చెక్కి వికృతచేష్టలతో బీజేపీ ఓడిపోతే బుల్డోజర్లతో తొక్కిస్తామని భయంభ్రాంతులు కల్పిస్తూ, ప్రజల మధ్య మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. హైద్రాబాద్ లో ఈనెల 15 మంగళవారం రోజున ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక ప్రకటనలో యోగి శత్రువులంతా ఒక్కటే, యోగిని ఎన్నికల్లో ఓడించాలని చూస్తున్నారని, ఆయనకు వ్యతిరేకంగా ఓట్లేసినట్లు కన్పిస్తున్నదని వ్యాఖ్యానించారని తెలిపారు. ఉత్తరప్రదేశ్ లో రెండోదశ ఎన్నికల పోలింగ్ ముగిసింది, ఇంకా ఐదు దశలున్నాయని ఇప్పటికే జెసి బిలు, బుల్ డోజర్లు తెప్పించాం, ఎవరైనా యోగికి వ్యతి రేఖంగా ఓటేస్తే వాటితో తొక్కిస్తాం, అలా ఓటేయాలను కునేవారు ఉత్తరప్రదేశ్‌లో ఉండరని, రాష్ట్రం విడిచి వెళ్లిపోవాల్సిందే అని ఇంత బాహాటంగా చట్టబద్ధంగా ఎన్నికైనా కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలు బెదిరిస్తూ మాట్లాడటం చట్ట విరుద్ధమని, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలు వెంటనే స్పందించాలని కోరారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ, చంపేస్తామని ఓటర్లను భయభ్రాంతులను చేస్తున్న ఉన్మాదులపై న్యాయస్థానాలు, ఎన్నికల కమీషన్ సుమో టోగా కేసులు పెట్టి కఠినంగా శిక్షించాలని తెలిపారు. కర్ణాటక రాష్ట్ర శివమొగ్గ లో హర్ష అనే వ్యక్తిని ముస్లింలే చంపారని హిందూ మతం కోసం చనిపోయిన గొప్ప వీరునిగా కాషాయ మూకలు, ఆరెస్సెస్ శక్తులు హర్ష మరణాన్ని చిత్రిస్తున్నాయని హర్ష సోదరి స్వయంగా చెప్పారని ఇది ముస్లింల మీద నెట్టేసి మతఘర్షణలు సృష్టిస్తున్నారని విమర్శించారు. జనగామలో ఆకతాయి లను తీసుకొచ్చి బిజెపి కార్యకర్తలని చెప్పి టిఆర్ఎస్ నాయకులపై, కార్యకర్తలపై దాడులు చేస్తూ మత ఘర్షణలకు పాల్పడుతుందని తెలిపారు. ప్రతి సమస్యలో మతాన్ని, ప్రతి సమస్యలో రాజకీయం చేస్తూ, ప్రతి సమస్యలో బిజెపి ఎదగాలని చూస్తుందని విమర్శించారు. దేశంలో లౌకిక శక్తులను కాపాడాలని, వాటి ఐఖ్యత కోసం సిపిఎంగా ముందుకెళ్తామని తెలిపారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం బిజెపి ప్రజావ్యతిరేక పరిపాలనను విమర్శిస్తుందని, ఇది చాలా సంతోషకరమైన విషయం సీపీఎం గా స్వాగతిస్తున్నాం, ముఖ్యంగా రాష్ట్రాల హక్కుల కోసం, ఇచ్చిన హామీల కోసం, అన్ని రాష్ట్రాలను కలుపుకుని పోరాడాలని నిర్ణయించడం చాలా సంతోషకరమని తెలిపారు. ప్రాంతీయ పార్టీలతో ఫ్రంట్ ఏర్పాటు చెప్పడం ఇప్పుడు సరైంది కాదని, గతంలో ఇలాంటి ఫ్రంట్ ల ద్వారా ఒరిగిందేమీ లేదని తెలిపారు. ఎన్నికలు రాజకీయలబ్ధి కోసం జరిగే పోరాటం కాదని తెలిపారు. తెలంగాణలి కేసీఆర్ ఇచ్చిన హామీల సంగతి చెప్పాలని అలాగే నీళ్లు, నిధులు, నియామకాల విష యాలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, నిరుద్యోగ సమస్య, నిరుద్యోగ భృతి సంగతే తేలలేదని, దళితబంధు ఎన్నికల స్టంటుగానే ఉందని దళితబంధు పథకం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని తెలిపారు. పోడు భూములందరికి పట్టాలి స్తామని చెప్పి మాటతప్పారని, పోడు భూముల సమస్య పరిష్కారమయ్యేవరకు, ఇచ్చిన దరఖాస్తులు పరిశీలన అయ్యేవరకు ఆ భూముల్లోకి పోలీసులను, అటవీ అధి కారులను పంపించమని చెప్పారని, కానీ మాట తప్పారని విమర్శించారు. భూముల చుట్టు కంచెలు, కందకాలు, భూములను ఆక్రమించుకుంటున్న ప్రభుత్వం పోడు రైతులకు ఇచ్చిన మాట నిలుపుకోలేదని అన్నారు. రాష్ట్రంలో విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచుదామని కసరత్తులు చేసిన ప్రభుత్వం వెంటనే ప్రజలనుంచి వ్యతిరేకతను గమనించి దొడ్డిదారిన కరెంట్ బిల్లులపై భారాలు మోపాలని చూస్తుందని ప్రజలపై భారాలు మోపే నిర్ణయాన్ని వినక్కి తీసుకోకాపోతే మరో విద్యుత్ పోరాటం రాష్ట్రంలో చూడాల్సివస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో రెవిన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్నారని దాని మూలంగానే విఆర్ఏ, విఆర్ఓ సమస్యలు వస్తున్నాయని వెంటనే వీరి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. పాలకుర్తి మండలంలోని మంచుప్పుల గ్రామంలో సర్వే నెంబర్ 22లో అప్పటి ప్రభుత్వం 1993లో ఇండ్లు లేని నిరుపేద దళితులకు 52 మందికి ఇళ్ల స్థలాల కోసం స్థలం కేటాయిస్తే గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ ఆభూములను పట్టా చేసుకొని ఆక్రమించుకున్న దళితుల అభివృద్ధే మా ప్రభుత్వ ధ్యేయం అని చెబుతున్న దళితులకు అప్పగించిన భూములను దళితులకు ఎందుకు అప్పగించడం లేదని విమర్శించారు. వెంటనే వారి భూములను వారికి అప్పగించకుంటే సిపిఎం గా పోరాడుతామని తెలిపారు. ఈ నెల 11న జనగామ జిల్లా నూతన కలెక్టర్ కార్యాలయం ప్రారంభానికి విచ్చేసిన ముఖ్యమంత్రి గారు బహిరంగ సభలో మాట్లాడుతూ జనగామ జిల్లా కు మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ మూడు రోజుల్లో జీ.వో ను విడుదల చేస్తామని చెప్పి పదకొండు రోజులు అయిందని నేటికీ జీ.వో రాలేదని అసలు వస్తుందా అని ప్రశ్నించారు. తక్షణమే మెడికల్ కాలేజీ మంజూరు చేస్తూ జీ.వోవిడుదల చేయాలని లేనిపక్షంలో సిపిఎం పోరాడుతుందని తెలిపారు. కేంద్ర బడ్జెట్ బాధాకార్పొరెట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా బడ్జెట్ ఉందని వెంటనే సవరణలు చేసి పేద, మధ్య తరగతి ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ ప్రవేశపెట్టాలని ఫిబ్రవరి 25న దేశ వ్యాప్తంగా ధర్నాలు చేపట్టామని ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి.అబ్బాస్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, రాపర్తి రాజు, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తి సోమన్న, గొల్లపల్లి బాపురెడ్డి, సింగారపు రమేష్, బోట్ల శేఖర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, ఎన్నకుస కుమార్, బోడ నరేందర్, జోగు ప్రకాష్, పొదల నాగరాజు, చిట్యాల సోమన్న, ఎం.డి. సభానా, ఎం.డి. అజారోద్దిన్, భూక్యా చందు నాయక్, బెల్లంకొండ వెంకటేష్, కోడిపాక యాకయ్య, మునిగేల రమేష్, పట్టణ కమిటీ సభ్యులు బిట్ల గణేష్, బాల్నే వెంకటమల్లయ్య, దూసరి నాగరాజు, కళ్యాణం లింగం, పందిళ్ల కల్యాణి, పల్లెర్ల లలిత, కొండ వరలక్ష్మి, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, బొడ్డు కర్ణాకర్ పాల్గొన్నారు.

# ఇప్పటికైన ముదిరాజ్‌లకు న్యాయం చేయండి

### కేసీఆర్‌కు ముదిరాజ్ నేతల విజ్ఞప్తి

**సికింద్రాబాద్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మలి దశ తెలంగాణ ఉద్యమంలో రాష్ట్రంలోని ముదిరాజ్ లు చూపిన తెగువ, పోరాట పటిమ ను పరిగణలోనికి తీసుకొని ఇప్పటికైన రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ సామాజిక వర్గానికి న్యాయం చేయాలని జాతీయ కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర సంఘ నాయకులు శంకర్ ముదిరాజ్ లు డిమాండ్ చేశారు. సిటీలోని గన్ పార్కు లో తెలంగాణ తొలి ఉద్యమంలో అసువులు బాసిన అమరుల స్మారకంగా నిర్మించిన అమరవీరుల స్తూపానికి సరిగ్గా 53 ఏండ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ అమర వీరు స్తూపానికి పునాది వేసిన అప్పటి ముదిరాజ్ ముద్దుబిడ్డ, సిటీ మేయర్, ఎమ్మెల్యే నెల్లి లక్ష్మీనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముదిరాజ్ల ఐక్యత వర్ధిల్లాలి... నెల్లి లక్ష్మీనారాయణ అమర్ రహే..అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి అమరుల స్తూపం నిర్మాణానికి మోకాలడ్డినప్పటికీ , ధైర్యంగా, ఆయనను ఎదిరించి, షూట్ ఎట్ సైట్ ఆర్డర్ లకు బెదరకుండా అమరవీరుల స్తూపాన్ని నిర్మించిన యోధుడు నెల్లి లక్ష్మీనారాయణ అని వారు ప్రశంసిం




చారు. మలి దశ ఉద్యమంలో కేసీఆర్ కు బాసటగా రాష్ట్రంలోని లక్షలాది మంది ముదిరాజ్ లు ఉద్యమ బాట పట్టిన సంగతి అందిరికి తెలిసిందేనని వక్తలు అన్నారు. కేసీఆర్ కు మద్దతుగా అప్పుడు ముదిరాజ్ బిడ్డ కానిస్టేబుల్ కిష్టయ్య తన రివాల్వర్‌తో కాల్చుకొని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైన టీఆర్ఎస్ సర్కార్ జనాభా ధామాషా ప్రకారం ముదిరాజ్లకు న్యాయం చేయాలని, వెంటనే ఒక వెయ్యి కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ముదిరాజ్ బిడ్డలకు వైద్య, విద్య, ఉపాధి సౌకర్యాలను మెరుగు పర్చాలని వారు సీఎం కేసీఆర్‌ను కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్లు, శంకర్ ముదిరాజ్, వినయ్ కుమార్, సురేశ్, కన్నబోయిన రమణ, రమాదేవి, పుష్పలత, వందలాది మంది ముదిరాజ్ సోదరులు పాల్గొన్నారు.

### ఎన్.ఆర్.ఐ. బాలిక దాతృత్వం.

# వాల్మీకి ఆవాసానికి రూ.1 లక్ష విరాళం

**కొడిమ్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** అమెరికాలో స్థిరపడ్డ సాఫ్ట్వేర్ ఇంజనీర్ దంపతుల కుమార్తె తన దాతృత్వాన్ని చాటుకున్నారు. అమెరికాలో విద్యార్థులకు డాన్స్ నేర్పిస్తూ సంపాదించిన డబ్బు రూ.1 లక్ష జగిత్యాల వాల్మీకి ఆవాసానికి విరాళంగా ఇచ్చి తన సేవా నిరతిని



చాటుకున్నారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల కు చెందిన సామ స్వామిరెడ్డి- వనితల కుమార్తె మృణాల్ రెడ్డి-నిషిత్ రెడ్డి దంపతులు అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు గా స్థిరపడ్డారు. వారి కుమార్తె సాయి మృణ్మయి రెడ్డి అక్కడే ఇంటర్మీడియట్ చదువుతుంది.సాయి మృణ్మయి రెడ్డి కి చిన్నప్పటినుండి భారతీయ కళల పట్ల,సంస్కృతి పట్ల ఆసక్తి ఎక్కువ ఉండడంతో అమెరికాలో నే రెండేళ్లపాటు భరత నాట్యాన్ని నేర్చుకుంది. అనంతరం అక్కడి విద్యార్థులకు భరతనాట్యాన్ని నేర్పుతూ సంపాదించిన డబ్బులు స్వదేశంలో సేవా కార్యక్రమాలకు వినియోగించాలని సంకల్పించింది. డాన్స్ నేర్పడం ద్వారా వచ్చిన రూ. 1లక్ష జగిత్యాల పట్టణంలో సేవాభారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసానికి అందించేందుకు నిర్ణయించి ఈ విషయాన్ని కొడిమ్యాల లో ఉన్న తాతయ్య స్వామి రెడ్డి కి తెలిపింది.సాయి మృణ్మయి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు బుధవారం జగిత్యాల ఆవాసానికి చేరుకుని ఒక సంవత్సరం పాటు నలుగురు విద్యార్థులకు భోజన వసతి అందించేందుకు గాను రూ. ఒక లక్ష చెక్కును విరాళంగా అందజేశారు. బాల్యంనుండే సేవా భావం గల మృణ్మయి రెడ్డి అనాద చిన్నారులకు చేయూతనందించేందుకు ముందుకు రావడం తమకు ఎంతో సంతోషంగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. విదేశాల్లో ఉంటూ కూడా స్వదేశం పట్ల ప్రేమతో ఇక్కడి చిన్నారులను ఆదుకోవాలనే ఉద్దేశంతో వాల్మీకి ఆవాసానికి విరాళం అందజేయడం పట్ల ఆవాస కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, సంపూర్ణ చారి లు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సాయి మృణ్మయి రెడ్డి కుటుంబ సభ్యులు, సామ ముత్యం రెడ్డి- సుజాత, మహేష్ రెడ్డి- లావణ్య, చరిత-సంతోష్ రెడ్డి, సాహితి రెడ్డి, సాయి ఆయాన్ష్, ఆవాస ప్రముఖ్ మల్లేశం,గంగాచారి తదితరులు పాల్గొన్నారు.

### కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికి చెందిన మాడ వెంకటరెడ్డి నియామకం



# పిట్టల సతీష్ జన్మదిన వేడుకలు

### - నిరుపేదలకు పండ్లు పంపిణి

**జనగామ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలో శ్రీ ఆంజనేయ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల సతీష్ పుట్టినరోజు వేడుకలు బుధవారం నిరుపేద పిల్లలకు పండ్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్నే



మహేందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ నిడికొండ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ యువ నాయకుడు పిట్టల సతీష్ ప్రజల కష్టాల్లో తోడు నీడగా నేనున్నాను అంటూ నిరుపేదలకు ఆపదలో అపన్నహస్తం అందిస్తున్నారని, వయసులో చిన్నవాడైన మనసున్న మనిషి, పేదల కష్టం తమ కుటుంబం కష్టంగా భావించి శ్రీ ఆంజనేయ సేవ సమితి స్థాపించి దాని ద్వారా పేదలకు నిత్యావసరాలు, అన్నదానాలు, నిర్వహిస్తున్నారని కొనియాడారు. అన్ని దానాలలో గొప్ప దానం అన్నదానం అని భావించి లాక్ డౌన్ కష్టాల్లో వీధిన పడ్డ వేలది మంది ప్రజలకు లేదనకుండా నిత్యాన్నదానం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల ఉప సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు గదే అనిల్, జనగామ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు యాసిన్ ,బత్తిని నికిల్, పత్రి దాస్, కాసర్ల క్రాంతి, నగేష్ పాల్గొన్నారు.

# పెండింగ్లో ఉన్న యూజీసీ ఫెలోషిప్‌లు- స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి

**కరీంనగర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ. యూజీసీ ఇచ్చే స్కాలర్షిప్ తక్షణమే విడుదల చేయాలని శాతవాహన యూని వర్సిటీ మెయిన్ గేటు ముందు ప్లే కార్డ్స్‌తో నిరసన చేయడం జరిగింది. ఈ సంద ర్భంగా జిల్లా శనిగరపు రజినీకాంత్ మాట్లాడుతూ.... అత్యున్నత విద్య ను దూరం చేసే కుట్ర మానుకోవాలి. దేశవ్యాప్తంగా విద్యార్థులకు యూజీసీ ఇచ్చే ఫెలోషిప్స్ ని తగ్గించే ప్రయత్నాలు చేస్తున్నారు, దీని వలన పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు రేసర్చ్ కి దురమయే పరిస్థితి ఉంటుంది అని అన్నారు యూజీసీ నెట్ లో జాతీయ పరీక్షలలో అన్నింటిలో క్వాలిఫై ఐన విద్యార్థులకు సబ్జెక్ట్ వారిగా నూతన




విద్య విధానము వల్ల ఫెలోషిప్ స్కాలర్షిప్ తగ్గించడం సిగ్గు చేటు, కేంద్ర ప్రభుత్వం అన్ని సెంట్రల్ యూనివర్సిటీ లలో యూజీసీ నెట్ అందరికీ అత్యధికంగా ఫెలోషిప్ లు-స్కాలర్ షిప్ బకాయిలు సకాలంలో విడుదల చేయాలి. అదేవిధంగా రీసెర్చి కోసం ప్రతి ఒక్క విద్యార్థి ట్యాబ్ స్పెషల్ బడ్జెట్ కూడా కేటాయించాలని ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కరోనా పేరుతో పెండింగ్లో ఉన్న ఫెలోషిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేని పక్షాన దేశవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు రాజు అభినవ్ పాల్గొన్నారు.

# ధర్మపురి అభివృద్ధిపై అత్యుత్సాహం

### - డీసీసీ అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్

**ధర్మపురి ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** ధర్మపురి క్షేత్ర అభివృద్ధిపై ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. బుధవారం ధర్మపురిలో ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రమానుగత అభివృద్ధి హర్ష దాయకము, ఆమోద యోగ్యమే అయినా, అభివృద్ధి పేరుతో పట్టణ వాదులకు నష్టాలు, ఇబ్బందులు కలిగించడం ఆక్షేపణకు అవకాశం కల్పించడమే అన్నారు. నిత్య భక్త జన సందడి తో అలరారే దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడలో లేని రోడ్ల వెడల్పులు, ఇళ్ళు కూల్చడాలు ధర్మపురిలో ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు.



ధర్మపురి క్షేత్రం బ్రాహ్మణ అగ్రహారమని, పూర్వకాలం నుండి వారి కుటుంబాలు లక్ష్మీ నరసింహ, రామలింగేశ్వర స్వాముల నిత్య అలంకారాలు, నివేదనలు, పూజలలో భాగస్వాములు అవుతుండడం, అందుకే దేవాలయాల పరిసరాల్లోనే ఇళ్ళు నిర్మించు కోవడాలు ఇక్కడి ప్రత్యేకతలుగా ఆయన గుర్తు చేశారు. వారిని ఆ ప్రాంతాల నుండి వేరు పరచడం సమంజసం కాదన్నారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దినేశ్, నాయ కులు వేముల రాజేశ్, రఫియోద్దీన్, ప్రసాద్, లక్ష్మణ్, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు తెచ్చిన సిటీ బస్సులు ఏమయ్యాయి?

**కరీంనగర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కరీంనగర్ పరిసర ప్రాంత ప్రజలకు, చిరు ఉద్యోగులకు, చిరువ్యాపారులకు, నగరవాసులకు ఎంతగానో ఉపయోగపడే రవాణా వ్యవస్థను తీసుకు రావాలనే సదుద్దేశ్యంతో 2014లో అప్పటి ఎంపీ పొన్నం ప్రభాకర్



కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ సహకారంతో జవహర్ లాల్ నెహ్రు జాతీయ పట్టణ పునర్నిర్మాణ పథకం ద్వారా 50 అధునాత సిటీ బస్సులను వాటి నిర్వహణకయ్యే బస్సు డిపోను కరీంనగర్ పట్టణానికి తీసుకువచ్చారు అని కరీంనగర్ డీసీసీ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ గుర్తు చేశారు. ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఆ బస్సులు కానీ ఆ డిపో కానీ కరీంనగర్ దరిదాపుల్లో కూడా కనబడటంలేదని, నిర్వహణ చేతకాని ప్రభుత్వాలు ఆ పథకాన్ని ఆపడం, చిత్తశుద్ధిలేని తెరాస ప్రభుత్వం ఆలోచనచేయకపోవడం వల్ల కరీంనగర్ జిల్లా ప్రజలకు తక్కువ ఖర్చుతో కూడిన రవాణా సదుపాయం అందు బాటులో లేకుండా పోయింది అని అన్నారు. తిరిగి కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు గెలిస్తే తప్ప ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయం ఏర్పడేలా కనిపించడం లేదు అని ప్రస్తుత ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్, ఎంపీ బండిసంజయ్ వల్ల ఒరిగేది ఏమి లేదని ఎద్దేవా చేశారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న తెరాస ప్రభుత్వం సామాన్యుడికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడంలో విఫలమవు తున్నాయని మల్యాల సుజిత్ కుమార్ విమర్శించారు.

## ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చేందుకే

# 'మన ఊరు మన బడి - మన బస్తీ మన బడి'

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** మన బస్తి మన బడి కార్యక్రమములో భాగముగా రెవెన్యూ డివిజనల్ కార్యాలయము యందు రెవెన్యూ డివిజనల్ అధికారి మాధురి అధ్య



క్షతన జిల్లా విద్యాధికారి, వార్డు కౌన్సిలర్లు, యస్.యం.సి. చైర్మెన్లు మరియు స్కూల్ హెడ్ మాస్టర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్. ఈ సందర్భముగా ఒక్కో రంగాన్ని ఎంచుకొని అభివృద్ధిబాట పట్టిస్తున్న సీఎం కేసీఆర్ విద్యారంగంలో సమూల సంస్కరణలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయడం గొప్ప విషయం తెలిపారు. పోటీ ప్రపంచంలో ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులను దీటుగా నిలబెట్టేందుకు పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంలోకి మార్చడం, ప్రైవేటులో ఫీజుల నియంత్రణకు ప్రత్యేక చట్టం తేవాలని నిర్ణయించడం హర్షణీయమని ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రామ్‌గా చేపట్టి, మూడు దశల్లో మూడేళ్ళ వ్యవధిలో విద్యాశాఖ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరచాలని నిర్ణయించారని ప్రభుత్వ, స్థానిక సంస్థలకు చెందిన పాఠశాలల్లో ముందుగా కార్యక్రమాన్ని అమలుచేసి, ఈ కార్యక్రమం కింద నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్లు, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నిచర్, పాఠశాల మొత్తం పెయింటింగ్ వేయడం, పెద్ద, చిన్న మరమ్మతులు, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంలు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ విద్య అమలు లక్ష్యముగా నిర్దేశించారని తెలిపారు. ఇప్పటికే కొన్ని పాటశాలలో మరుగుదొడ్ల నిర్మాణమునకు మున్సిపల్ నిధుల ద్వారా 25.00 లక్షలు మంజూరు చేయడం జరిగినదని, అలాగే పాటశాలల అభివృద్ధికి మున్సిపల్ సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ పథకాన్ని ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా, అన్ని పనులను వేగంగా అమలు చేయడంకోసం పాఠశాల నిర్వహణ కమిటీ (ఎస్ఎంసీ) లకు బాధ్యతలు అప్పగించబడుతాయని, అభివృద్ధి సంఘాలలో ఇద్దరు క్రియాశీల పూర్వ విద్యార్థులు, ఇద్దరు ఎస్ఎంసీ సభ్యులు, గ్రామ సర్పంచ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సభ్యులుగా ఉంటారని తెలిపారు. ప్రతి పాఠశాలకు పూర్వ విద్యార్థుల సంఘం ఏర్పాటు చేసి పాత విద్యార్థులను తమ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములను చేయనున్నారు. ఇట్టి సమీక్ష సమావేశంలో డి.ఈ.ఓ జగన్మోహన్ రెడ్డి, ఎంఈఓ గాయత్రి, కమిషనర్ స్వరూప రాణి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు వానరాసి మల్లవ్వ, వొద్ది శ్రీలత, బాలె లత, చుక్క నవీన్, పంబాల రాము, చాంద్ పాషా, దేవేందర్ నాయక్, ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.



## రజక సంఘం ఆధ్వర్యంలో సంత్ గాడ్గే బాబా 146 వ జయంతి వేడుకలు

**కరీంనగర్ ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా.రజక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యములో గీత భవన్ చౌరస్తా నందు సంత్ గాడ్గే బాబా146వ జయంతి కార్యక్రమము నిర్వహించినాము ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన రజక సంఘం జాతీయ అధ్యక్షులు కొల్లూరు మల్లేష్ కుమార్ విచ్చేసి చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా అసలు పేరు దేబుజీ జింగ్రాజీ జనోర్కర్. అతను మహారాష్ట్రలోని అమరావతి జిల్లాలోని ప్రస్తుత అంజన్‌గావ్ సుర్జీ తాలూకాలోని షెంద్‌గావ్ గ్రామంలో ఒక ధోబీ కుటుంబంలో జన్మించాడు. అతను తాల మరియు అతని ట్రేడ్ మార్క్ చీపురుతో సామజిక చైతన్యంతో కూడిన పాటలు ప్రసంగాలను చేస్తూ పరిసరాల పరిశుభ్రత చేస్తూ ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ప్రయాణించేవారు. ఒక గ్రామంలోకి ప్రవేశించినప్పుడు, అతను వెంటనే గ్రామంలోని కాలువలు మరియు రోడ్లను శుభ్రం చేయడం ప్రారంభించాడు. తన పని పూర్తయ్యే వరకు వేచి ఉండాలని అభినందనలు తెలిపే గ్రామ పౌరులకు చెప్పేవారు. గ్రామస్థులు అతనికి డబ్బు ఇచ్చేవారు. బాబా దానిని భౌతిక మరియు సమాజం యొక్క ఆలోచనా పురోగతికి ఉపయోగించారు. సంపాదించిన డబ్బుతో, మహారాజ్ విద్యాసంస్థలు, ధర్మశాలలు, ఆసుపత్రులు మరియు జంతువుల ఆశ్రయాలను నిర్మించారు. చాలా గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కావున కరీంనగర్ లో ఒక కూడలిలో సంత్ గాడ్గే బాబా విగ్రహము ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విన్నవించడము జరిగినది.

జిల్లా అధ్యక్షులు దుడ్డెల ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత పితామహుని, సామజిక సమారా స్థాపకుని ఆశయాలకు ముగ్ధులయ్యారు అని అంబెడ్కర్ భావించారు అని కొనియాడినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిపెల్లి వ్వెంకటేశ్వర్లు, రాష్ట్ర డ్రైక్లీనింగ్ అస్సోసియేన్ అధ్యక్షులు భుత్కూరి శివకృష్ణ జిల్లా కార్యనిర్వాహ అధ్యక్షులు రాచకొండ నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పంతంగి రవి, గంగాధర సంపత్, కార్యదర్శి గుండ్రాతి మహేష్, అధికార ప్రతినిధి గంగాధర్ కళ్యాణ్, రవి వివిధ కుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరుల, మహానుభావుల త్యాగాలకు

# తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు



**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల నర్సింగాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. అనంతరం 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసి, సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1,40,000/- రూపాయల విలువగల మూడు చెక్కులను లబ్దిదారులకు అందజేసి,గ్రామానికి చెందిన కొత్త కొండ లక్ష్మి కి కల్యాణ లక్ష్మి ద్వారా మంజూరైన 1,00,116/- విలువగల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... ఐలమ్మ రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా కొట్లాడి పోరాటంచేసిన ఘనత ఐలమ్మదని,వెనకబడిన తరగతుల ప్రజల హక్కుల కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మదని, వారిని స్మరించుకుంటు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అధికారికంగా నేడు జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటం ఐలమ్మ స్ఫూర్తితో జరిగిందని, ఉమ్మడి రాష్ట్రంలో పివి కి తగిన గుర్తింపు దక్కలేదని తెలంగాణ రాష్ట్రంలో పివి నరసింహా రావు శత జయంతి ఉత్సవాలను జరుపుకున్నామని, తెలంగాణ ఏర్పడ్డ తర్వాత అమర వీరులను, తెలంగాణ మహానుభావులను గౌరవించుకుంటున్నామని, ఉమ్మడి రాష్ట్రంలో గౌరవం దక్కలేదని అన్నారు .కుల,మత భేదం లేకుండా అన్ని కులాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, మహిళలందరికి స్ఫూర్తినిచ్చింది. మహిళలకు గర్వకారణము చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత జగిత్యాల పట్టణంలో, గ్రామాల్లో శంఘ భవనాలకు నిధులు, 250 యూనిట్ల వరకు లాండ్రీ షాపులకు ఉచిత కరెంట్ అందజేశామని అన్నారు. జగిత్యాల జిల్లా గా ఏర్పడ్డ తర్వాత చుట్టూ పరిది పెంచామని,భూముల విలువ పెరిగిందని అన్నారు.

గ్రామంలో రైతు ఆధార ప్రాంతమని, రైతుల కోసం రైతు భీమా,రైతు బందు, 24 గంటల కరెంట్, కాళేశ్వరం ప్రాజెక్ట్, ఇలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని,జగిత్యాల పట్టణంలో మార్కెట్ ల అభివృద్ధి ద్వారా రైతులు నేరుగా కూరగాయలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని రైతులకు లాభం అని అన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా పల్లెల దశ మారిందని అన్ని మౌలిక సదుపాయాలు సమకూర్చి నెల నెలా నిధులు మంజూరు చేసిన ఘనత తెలంగాణ ప్రభుత్వానిది అని అన్నారు. సీఎం సహాయ నిధి, కల్యాణ లక్ష్మి చెక్కులను దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజన మల్లారెడ్డి, ఎంపీటీసీ మహేష్, మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, ఉప సర్పంచ్ కాంతమ్మ, వంజరి పల్లి సర్పంచ్ రజిత గంగారాం, నాయకులు మాజీ ఎంపీటీసీ లు కుడుకాల లక్ష్మణ్, రాజ నర్సయ్య, మాజీ సర్పంచ్ నరేష్, గంగాధర్, ఆనంద్ రావు, పోచాలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణకై పోరాడుదాం

### ఏప్రిల్ 4న రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి

**జగిత్యాల ఫిబ్రవరి 23 (ప్రజామంటలు):** రాజ్యాంగ పరిరక్షణ కోసం పోరాటాలకై సిద్దమవుతున్నామని పిలుపునిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మట్ల బుచ్చన్న, జిల్లా మాజీ అధ్యక్షుడు చెట్టుపెల్లి లక్ష్మణ్, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జికి సతీష్, జిల్లా నాయకులు బొనగిరి కిషన్, సోషల్ మీడియా



అందుకే ఏప్రిల్ 4 న హైదరాబాద్ లో రాజ్యాంగ పరిరక్షణ యుద్ధభేరి నిర్వహణకు మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారని ఎమ్మార్పీఎస్ జగిత్యాల జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోనీ ఎస్.ఆర్.ఎస్.పి. గెస్ట్ హౌస్ లో ఎమ్మార్పీఎస్, మహాజన సోషలిస్టు పార్టీ అనుబంధ సంఘాల జిల్లా ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వనర్ దూమాల గంగారాం మాట్లాడుతూ.... రాజ్యాంగం మార్చాలని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రాజ్యాంగం పరిరక్షణ కు అంబేద్కర్ వాదులైన ప్రతీ ఒక్కరు కలిసి రావాలని జిల్లా ఇంఛార్జి సురుగు శ్రీను (జగన్), యువ సేన జిల్లా ఇన్చార్జి బొల్లే అనిల్, ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జి చేవులమద్ది శ్రీనివాస్ ధర్మపురి నియోజకవర్గ యువసేన ఇంచార్జి తడగొండ విజయ్, పెగడపల్లి మండల ఇంఛార్జి దొనకొండ మహేందర్, గొల్లపల్లి మండల ఇంఛార్జి ముల్కల శ్రీనివాస్, మెట్ పల్లి మండల ఇంచార్జి దయ్యాల హనుమంతు, మల్లాపూర్ మండలం ఇంఛార్జి నూతిపెల్లి రాజం, మల్యాల మండల యువసేన ఇన్చార్జి కట్కురి కరుణాకర్, బుగ్గారం మండల ఇంఛార్జి లక్ష్మణ్, బీర్పుర్ యువసేన మండల ఇంచార్జి మోతే సుధాకర్, చిట్టెళ్ళ పరశు రామ్ తదితరులు పాల్గొన్నారు.



మల్లన్న సాగర్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ వేదికపై మాట్లాడటానికి వెళ్తూ సిద్దిపేట కమాన్ నుండి కొమురవెల్లి వరకు సింగల్ రోడ్డును డబుల్ రోడ్డుగా వేయడానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరికి చెప్పుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్. అదే విధంగా మల్లన్న సాగర్ నుండి తపాస్ పల్లి వరకు ఓపెన్ కెనాల్ పనులను వెంట ఉండి చేయించు కోవాలని ఎమ్మెల్యేకి తెలియజేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్.

## ధర్మవ్యాధుడి కథ ఆధారంగా చిత్రం

తల్లిదండ్రుల గొప్పతనాన్ని చాటి చెప్పిన శ్రీ ధర్మవ్యాధుడు జీవితం ఆధారంగా రూపొందిన చిత్రం 'కర్మ యోగి శ్రీ ధర్మవ్యాధుడి చరిత్ర'. జీజే రాజా దర్శకత్వంలో విజయ్ భాస్కర్, అనుషా, అశోక్ కుమార్, ఆనంద్ భారతి, వి. మురళీధర్ ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం ఇది. భోగికార్ శ్యామల జమ్ము రాజా సమర్పణలో ఉల్కందే కార్ మురళీధర్ నిర్మించారు. ఈ చిత్రంలోని అన్ని పాటలను ప్రముఖ దివంగత గాయకులు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం పాడారు. ఈ సినిమా పాటలను హ్యూమన్ రైట్స్ కమిషన్ చైర్మన్ జేసీ చంద్రయ్య, బీసీ కార్పొరేషన్ చైర్మన్ వకులా భరణం కృష్ణమోహన్, దైవజ్ఞ శర్మ ఆవిష్కరించారు.




తల్లిదండ్రులకు సేవ చేయడంలోనే మానవ సేవ దాగి ఉంది. మానవ సమాజం గురించి మనలోని అజ్ఞానాన్ని తెలియజేసే ఈ సినిమా తీసిన దర్శక,నిర్మాతలకు ధన్యవాదాలు అని కృష్ణమోహన్, జేసీ చంద్రయ్య అన్నారు. ధర్మవ్యాధుడి గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేయాలని తీసిన చిత్రం ఇది అన్నారు జీజే రాజా. ఈ సినిమాను రామానాయుడు తీయాల్సింది. కానీ ఆయన పరమపదించారు. కథ నచ్చి ఈ సినిమా చేయడం జరిగింది. ఈ సినిమాను పూర్తి చేయడానికి మూడేళ్లు పట్టిందని అన్నారు మురళీధర్. ఈ చిత్రానికి లక్ష్మణ సాయి సంగీతమందించారు.

## రామ్ కోసం రంగంలోకి భారీ అందాల భామ!

టాలీవుడ్ తెరపై ఒకప్పుడు ప్రేక్షకులకి అదనపు అందం అవసరమైనప్పుడు ముంబై భామలను రంగంలోకి దింపేవారు. ఆ ముద్దుగుమ్మలు అలా తెరపై మెరిసి మాయమయ్యేవారు. ఆ తరువాత కాలంలో కథానాయికల నటనకి గల ప్రాధాన్యత తగ్గుతూ .. వాళ్ల గ్లామర్ కి ప్రాముఖ్యత పెరగడం మొదలైంది. దాంతో గ్లామరస్ కథానాయికలకు రెడ్ కార్పెట్ పడిపోయింది. అప్పటి నుంచి ముంబై భామల జోరు పెరగడం మొదలైంది. మధ్యలో మలయాళ భామలు కూడా ఎంట్రీ ఇచ్చేసి తామేమీ తక్కువ తినలేదని నిరూపిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలో తెలుగులో ఇప్పుడు ఎక్కడ చూసినా పాన్ ఇండియా అనే మాట వినిపిస్తోంది. స్టార్ డమ్ ఉన్న చాలా మంది హీరోలు తమ సినిమాలు తెలుగుతో పాటు ఇతర భాషల్లో విడుదల కావాలని కోరుకుంటున్నారు. అక్కడ మార్కెట్ పరంగా హెల్ప్ కావడాలంటే అన్ని ప్రాంతాల్లో బాగా క్రేజ్ ఉన్న .. బాగా తెలిసిన హీరోయిన్స్ కావాలి. అలా ఉండే అవకాశం ఒక్క బాలీవుడ్ బ్యూటీలకి మాత్రమే ఉంది.



అందువలన వాళ్లకి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం మొదలుపెట్టారు. అలా ఇటీవల కాలంలో బాలీవుడ్ నుంచి దిగుమతి అవుతున్న హీరోయిన్స్ సంఖ్య పెరుగుతోంది. ఇటీవల కాలంలో 'సాహో' కోసం శ్రద్ధా కపూర్ .. 'భరత్ అనే నేను' కోసం కియారా అద్వాని .. 'లైగర్' కోసం అనన్య పాండే .. 'ఆర్ ఆర్ ఆర్' కోసం అలియా భట్ ను రంగంలోకి దింపారు. తాజాగా ఈ జాబితాలో మరో బాలీవుడ్ హీరోయిన్ పేరు వినిపిస్తోంది .. ఆ అందాల మందారం పేరే 'పరిణీతి చోప్రా'. బాలీవుడ్ కుర్రాళ్ల మనసులను భారీగానే దోచుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతానికి మాంఛి ఊపు మీదే తన జోరును కొనసాగిస్తోంది. ఇటీవల అక్కడ తన పారితోషికం కూడా పెంచేసింది. ఈ నేపథ్యంలో ఆమె తెలుగు తెరకి వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. రామ్ హీరోగా బోయపాటి ఒక భారీ బడ్జెట్ సినిమా చేయడానికి రంగంలోకి దిగాడు. శ్రీనివాస చిట్టూరి ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఇటీవలే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన వచ్చింది.

## శరవేగంగా సర్కారువారిపాట చిత్రీకరణ



సూపర్ స్టార్ మహేష్ బాబు, కీర్తి సురేష్ జంటగా తెరకెక్కుతున్న తాజా చిత్రం సర్కారు వారి పాట. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ హైదరాబాద్ పరిసరప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది. పరశురామ్ పెట్లా రూపొందిస్తున్న ఈ చిత్ర షూటింగ్ చివరి దశకు చేరుకున్నట్లు సమాచారం. ఇక ఇటీవలే ఈ సినిమా నుండి కళావతి పాట విడుదలై అన్నీ వర్గాల ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. యూట్యూబ్‌లో ఈ సాంగ్ ఇంకా ట్రెండ్ అవుతూనే ఉంది. మహేశ్ క్లాసీ లుక్, కీర్తి సురేష్ గ్లామర్ కళావతి పాటకు స్పెషల్ అట్రాక్షన్స్‌గా నిలిచాయి. థమన్ తన సంగీతంతో, ఈ పాటను పాడిన సిద్ శ్రీరామ్ మెస్మరైజ్ చేశారు. యితే, సర్కారు వారి పాట నుండి అతి త్వరలోనే ఓ మాస్ బీట్ రాబోతున్నట్లు తాజాగా వార్త ఒకటి వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. ఇది టైటిల్ సాంగ్ అని తెలుస్తోంది. మహేష్ బాబు అభిమానుల కోసం థమన్ మాంచి మాస్ ట్యూన్‌తో ఈ సాంగ్ కంపోజ్ చేశారట. సర్కారు వారి పాట సినిమాలో ఐటెం సాంగ్ ఉండదట. అందుకే, ఈ సాంగ్‌ను చాలా ప్రత్యేకంగా కంపోజ్ చేసినట్టు తెలుస్తోంది. ప్రతీ సినిమాలో మహేశ్ సోలో సాంగ్ ఎంతో స్పెషల్‌గా ఉంటుంది. వాటి అన్నిటికంటే మరో లెవల్‌లో ఈ సాంగ్ ఉంటుందని చిత్రయూనిట్ నమ్మకంగా చెబుతున్నారు. ఇక ఈ పాటను విడుదల చేసేందుకు మేకర్స్ డేట్ కూడా ఫిక్స్ చేసినట్టు సమాచారం. సినీ వర్గాల నుండి అందుతున్న విశ్వసనీయ సమాచారం ప్రకారం మార్చి మూడవవారం 18వ తారీకున మహేశ్ సోలో సాంగ్‌ను రిలీజ్ చేయనున్నారట. త్వరలో దీనికి సంబంధించిన అప్‌డేట్ కూడా మేకర్స్ ఇవ్వబోతున్నట్టు తెలుస్తోంది. బ్యాంకింగ్ రంగంలో జరుగుతున్న ఆర్థిక కుంభకోణం నేపథ్యంగా సర్కారు వారి పాట సినిమా కథ సాగుతుందట. ఇటీవల కళావతి పాట రాసిన గీత రచయిత అనంత శ్రీరామ్ చెప్పుకొచ్చారు. ఈ సినిమా పోకిరి వైబ్స్ మళ్ళీ రిపీట్ చేస్తుందనే నమ్మకంతోనూ మహేశ్ ఉన్నారు. మే 12న భారీ స్థాయిలో రిలీజ్ కాబోతున్న సర్కారు వారి పాట ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో. కాగా, మహేశ్ నెక్ట్స్ సినిమాను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో చేయబోతున్నారు.

## అమితాబ్ వాయిస్‌తో ప్రభాస్ సినిమా

పాన్ ఇండియన్ స్టార్ ప్రభాస్ డైరెక్టర్ మారుతికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ప్రభాస్ నాగ్ అశిన్ దర్శకత్వంలో ప్రాజెక్ట్ సినిమాను చేస్తున్నారు. దీపిక పదుకొణ్ హీరోయిన్‌గా.. బిగ్ బి అమితాబ్ బచ్చన్ కీలక పాత్రలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ప్రభాస్ - అమితాబ్‌ల మీద కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఇక ప్రభాస్, పూజా హెగ్డే నటించిన రాధే శ్యామ్ సినిమా అన్నీ కార్యక్రమాలను పూర్తి చేసుకొని విడుదలకు సిద్ధమవుతున్న సంగతి తెల్సిందే. 2022, మార్చి 11 వ తేదీన



భారీ స్థాయిలో రిలీజ్ కాబోతుంది. యంగ్ డైరెక్టర్ రాధా కృష్ణ కుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థలు యూవీ క్రియేషన్స్, టీ సిరీస్ కలిసి రూ. 250 కోట్ల భారీబడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇక ఈ మూవీ హిందీ వెర్షన్‌కు అమితాబ్ వాయిస్ ఓవర్ ఇస్తుండటం విశేషం. ఇక ఇప్పటికే బాలీవుడ్ స్ట్రైట్ సినిమా ఆదిపురుష్ సినిమా షూటింగ్ పూర్తి చేసిన ప్రభాస్ ..ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రూపొందుతున్న సలార్ సినిమా షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నారు. భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఇందులో శృతి హాసన్ కథానాయిక. రాధే శ్యామ్, ఆదిపురుష్ ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అన్నీ అనుకున్నట్టు గనక పూర్తయితే ఇదే సంవత్సరం సలార్ కూడా వచ్చే అవకాశాలున్నాయి. ఇక సెట్స్ మీదకు రావాల్సిన సినిమా స్పిరిట్. ప్రభాస్ హీరోగా అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగ తెరకెక్కించనున్న ఈ సినిమాను ఇదే ఏడాది సెట్స్ మీదకు వస్తారని టాక్ వినిపిస్తోంది.ఈ క్రమంలోనే యూవీ క్రియేషన్ నిర్మించే మరో సినిమాకు ప్రభాస్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్‌కు రాజా డీలక్స్ అనే టైటిల్ ప్రచారంలో ఉంది. దీనికి మారుతి దర్శకత్వం వహించ బోతున్నారు. అయితే, తాజా సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్ కోసం అత్యంత భారీ స్థాయిలో సెట్స్ నిర్మిస్తున్నారట. ఈ భారీ సెట్స్‌లో షూటింగ్ మొదలవబోతుందని..త్వరలోనే ప్రాజెక్ట్‌ను అధికారికంగా ప్రకటించి..రెగ్యులర్ షూటింగ్ సహా ఇతర వివరాలను వెల్లడించనున్నారని సమాచారం. ఇప్పటివరకు మారుతి భారీ బ్జడెట్ సినిమాలకు దర్శకత్వం వహించింది లేదు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com